



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
బుధవారం | 30 ఏప్రిల్ 2025




## ఎత్తిపోతల పథకాలు సకాలంలో పూర్తి చేయాలి

### పథకాలకు నిధుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలు పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాబోయే వ్యవసాయ సీజన్ నాటికి అన్నదాతలు రైతువారీగా ఎటువంటి ఇబ్బందులూ పడకుండా చూడాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నీటిపారుదల అభివృద్ధి సంస్థ (ఐడీసీ), జలవనరుల శాఖ అధికారులు, రైతులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాలపై పూర్తిస్థాయిలో చర్చించారు. నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పరిస్థితిని అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఎత్తిపోతల పథకాలకు సంబంధించి రైతులు నుంచి పలు సలహాలు, సూచనలనూ మంత్రి గొట్టిపాటి స్వీకరించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రాబోయే వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని కాలువల మరమ్మతులు, పూడికతీత పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. అదే

మిగతా 3లో

## పర్యాటక కేంద్రంగా.. కంభం చెరువు

- అభివృద్ధికి కూటమి ప్రభుత్వం తొలి అడుగు
- ఫలించనున్న ఎమ్మెల్యే ముత్తుముల కృషి
- పరిశీలించిన జిల్లా టూరిజం అధికారి అద్దంకి రమ్య
- ఏడాదిలోగా పూర్తిస్థాయిలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి
- ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి పట్టుదలతో తీరనున్న దశబ్దాల కల



సూర్యప్రతినిధి, ఒంగోలు

ఆసియా ఖండంలోనే అతి పెద్ద చెరువైన కంభం చెరువు పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి కంభం చెరువును అభివృద్ధి చేయాలని అసెంబ్లీలో, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించారు. ఈ ప్రతిపాదనలను పరిగణలోకి తీసుకున్న కూటమి ప్రభుత్వం కంభం చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ముందడుగు వేసింది. అందులో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా పర్యాటక శాఖ అధికారిని అద్దంకి రమ్య కంభం చెరువు పరిశీలనకు రాగా వారితో పాటు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి బోటింగ్ ద్వారా చెరువును పరిశీలించారు కంభం చెరువుకు ఉన్న ప్రాముఖ్యత, చరిత్రను వివరించారు. కంభం చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయటం ద్వారా చెరువు చరిత్ర చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంభం చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, మరో ఏడాదిన్నర లోగా కంభం చెరువును పూర్తిస్థాయిలో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లా అధికారిని అద్దంకి రమ్య మాట్లాడుతూ కంభం చెరువును త్వరతగతిన అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా మారుస్తామని, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కృషి పట్టుదల వల్లనే చెరువు అభివృద్ధికి నేడు తొలి అడుగు పడిందన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఎంపీడీఓలు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





### మత్స్యకారుల సంక్షేమమే టిడిపి ధ్యేయం: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



## పాకిస్తానీ ఫౌరులకు భారత్ వీసాలు రద్దు

### కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ

### జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పాకిస్తానీ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసిన అన్ని చెల్లుబాటయ్యే వీసాలు 2025 ఏప్రిల్ 27 నుంచి రద్దు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఒక ప్రకటనలో తెలిపారు. పాకిస్తానీ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసిన వీసాలపై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నేపద్యంలో మెడికల్ వీసాలు, లాంగ్ టర్మ్ వీసాలు, దౌత్య అధికారిక వీసాలు మినహా అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 27 ఏప్రిల్ 2025 నుంచి రద్దు కావడం జరిగిందని, ఈ సందర్భంగా భారత ప్రభుత్వం పాకిస్తానీ పౌరులకు వీసా సేవలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. పాకిస్తానీ పౌరులకు జారీ చేయబడిన మెడికల్ వీసా 29 ఏప్రిల్ 2025 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయన్నారు. పాకిస్తానీ పౌరులకు జారీ చేయబడిన ధీర్ఘకాలిక వీసాలు, దౌత్య, అధికారిక వీసాలకు వర్తించదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు.

## వెలిగొండ పూర్తితో ప్రకాశం సస్యశ్యామలం

### మే 2న అమరావతి మోడీ సభను విజయవంతం చేయాలి

### మీడియాతో రాష్ట్ర ఇరువై సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఫ్లోరిడ్ సమస్యకు చరమగీతం పడితేనే వికసిత భారత్, స్వర్ణఆంధ్రలో ప్రకాశం జిల్లా భాగస్వామ్యం కాగలదని రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మెన్ లంకా దినకర్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మెన్ లంకా దినకర్ మాట్లాడుతూ త్రాగు నీరు, ఫ్లోరైడ్ సమస్య, ఎర్రగొండపాలెం ఏస్పిరేషన్ బ్లాక్‌లో కేంద్ర పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టులు అమలుపైన ప్రకాశం జిల్లాలో డిసెంబర్ 2024న నా మొదటి జిల్లా సమీక్ష అధికారికంగా నిర్వహించి ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాలు పూర్తి చేశామన్నారు. ప్రకాశం జిల్లాలో ఒక వైపు త్రాగు, సాగు నీరు ఇబ్బందులుంటే, పశ్చిమ ప్రకాశం జిల్లాలో ఫ్లోరిడ్ తీవ్రత ఎక్కువగా ఉందని తెలిపారు. జిల్లాలో 729 పంచాయితీలలోని 1,769 గ్రామాల్లో 1009 గ్రామాలు ఫ్లోరిడ్ సమస్యతో ఉన్నాయని, ప్రస్తుతం ఫ్లోరిడ్ సమస్యను ఎదుర్కోవడానికి మొత్తం 27 గ్రామాల్లో సురక్షిత త్రాగు నీటి సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. కనిగిరి పరిధిలో అతి ఎక్కువగా 339, దర్శి పరిధిలో 120 మార్కాపురం పరిధిలో 113 గ్రామాల్లో ఫ్లోరిడ్ సమస్య తీవ్రంగా ఉంది. ముఖ్య మంత్రి చంద్రబాబు పీ4 విధానం ద్వారా డయాలసిస్ సెంటర్‌ను వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్స్

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# పరిధికి మించి ప్రవర్తించటం సరికాదు: తూనుగుంట్ల



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: బాధ్యత గల రాజకీయ నాయకులు ఎవరైనా తమ పరిధిలో ప్రవర్తించాలే తప్ప అవధులు మించి ప్రవర్తించకూడదని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా వరికూటి అశోక్ బాబుకు హితవు పలికారు. సోమవారం రాత్రి వరికూటి అశోక్ బాబు బ్రాందీ షాపులపై చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరికూటి అశోక బాబుకు బ్రాందీ షాపులపై దాడి చేసే హక్కు ఏమిటి అని ఆయన ప్రశ్నించారు.వైసిపి ప్రభుత్వం లో మద్యం కుంభకోణంలో రూ 3200 కోట్ల అవినీతి జరిగినట్లు నిరూపణ జరిగింది నిజం కాదా అని సాయిబాబా ప్రశ్నించారు.2014-19 సంవత్సరంలో రూ 6000 కోట్లు మద్యంకు ఆదాయం రాగా, 2019-24 సంవత్సరంలో సాలీనా 24 వేల కోట్లలో ఆదా యం వచ్చింద న్నారు.లిక్కర్ మాఫియాకు అడ్డా వైసిపి పార్టీ అని సాయిబాబా పేర్కొన్నారు. వైసిపి ఐదు సంవ త్సరాల పాలనలో అక్రమాలు, అవినీతి, భూ దందాలు, స్కాములు జరిగాయి.ఆ విషయాలు వదిలిపెట్టి ఈ విషయాలపై మీరు మాట్లాడటం సరికాదని ఆయన తెలిపారు. రూ 50 వేల కోట్లకు బ్రాందీ షాపులు తాకట్టు పెట్టి లోన్లు తీసుకున్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.మద్యం కుంభ కోణంలో రోజుకో వైసీపీ నాయకుడు అరెస్ట్ అవుతుంటే సిగ్గు లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు, టిడిపి నాయకులు డొక్కు శ్రీనివాసరావులు,ఉక్కుడాల ఆనంద్,కంభం సుధీర్,తలపనేని ప్రణీత్, గాత్రం నారాయణ,యార్లగడ్డ పాండురంగారావు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



బాపట్ల, మేజర్‌న్యూస్: 2025 - 26 వ సంవత్సరానికి బాపట్ల జిల్లా లోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐ లలో ప్రవేశాల కొరకు ఆన్ లైన్ (web site iti.ap.gov.in) ద్వారా తమ దరఖాస్తులను స్వీకరిస్తామని నిజాంపట్నం ప్రభుత్వం పారిశ్రామిక శిక్షణా సంస్థ ప్రిన్సిపాల్/కన్వీనర్ ఎన్. సుధాకర బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సి పాసైన ఆపై చదువులు చదివిన ఆసక్తి గల అభ్యర్థులు iti.ap.gov.in ఆన్ లైన్ (వెబ్ సైట్) ద్వారా తమ దరఖాస్తులను తేది: 29-04- 2025 నుండి తేది:24-05-2025 సాయంత్రం 5.00గం!! లోగా . రిజిస్ట్రేషన్ చేసుకొని, అందుబాటులో ఉన్న గవర్నమెంట్ ఐటిఐ లలో తేది: 24-05-2025 నుండి 26-05-2025 సాయంత్రం 5.00గం!! లోగా ఒరిజినల్ సర్టిఫికేట్స్ వెరిఫికేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్ కాపీని డౌన్ లోడ్ చేసి ప్రింట్ తీసుకొవాలని, జిల్లాలోని ఒకటి కంటే ఎక్కువ ఐ.టి.ఐ లను కూడా ఎంపిక చేసుకోవచ్చు అని తెలియజేశారు. పూర్తి వివరాలకు మొబైల్ నెంబర్ : 9849479524 నందు లేదా గవర్నమెంట్ ఐ.టి.ఐ నిజాంపట్నం ఆఫీసు పని వేళల యందు సంప్రదించాలని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసిన అభ్యర్థులు ప్రింట్ కాపీ, ఒరిజినల్ సర్టిఫికెట్స్ కౌన్సిలింగ్ సమయంలో ప్రభుత్వ ఐ. టి. ఐ లలో వెరిఫికేషన్ చేయించుకోవాలి అని తెలియజేశారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ ( సిఫార్డ్ ) బాపట్ల స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈవోపీఆర్డీ ఎలీషా బాబు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి గ్రామంలో కమిటీని ఏర్పాటు చేయాలని,ఈ కమిటీకి గ్రామ సర్పంచ్ అధ్యక్షులుగా,సచివాలయ మహిళా పోలీస్ కన్వీనర్ గా వ్యవహరించాలని,ఈ కమిటీ ద్వారా గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి గ్రామాన్ని బాల్య వివాహరహిత గ్రామంగా తీర్చిదిద్దాలని తెలియజేశారు. డీసీపీఓ పురుషోత్తం మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటుచేసిన బాల్యవివాహ నిర్మూలన కమిటీ తప్పనిసరిగా బాల్య వివాహాలు జరగకుండా గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు కల్పించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఫార్డ్ సంస్థ కోఆర్డినేటర్ బడుగు కిషోర్, కృష్ణ, సిడిపిఓ సూపర్వైజర్స్ అరుణకు మారి,రాధా, కోఆర్డినేటర్ రామకృష్ణ, ఏపిఎం. సంతోష్ కుమార్, నరసింహా రావు, మండలంలోని ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఆభా కార్డుల పంపిణీ, కార్డుకు రూ.100 వసూళ్లు





పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ఈ శ్రమ్ కార్డుల పేరుతో ఇన్సూరెన్స్ అంటూ హెల్త్ కార్డుకు రూ.100/- సామాన్య ప్రజల నుండి డబ్బులు దోపిడి చేస్తూ అక్రమంగా వసూలు చేస్తున్నా సిబ్బంది. పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా ఎలాంటి డబ్బులు ఇవ్వనవసరం లేదు ఉచితంగా పంపిణీ చేయాలని శివకుమార్ తెలిపారు. మూడు రోజుల నుండి జరుగుతున్న నా దృష్టికి రాలేదు అనడంలో ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పంచాయతీ కార్యదర్శులకు ఈ శ్రమ కార్డులు పంపిణీ చేస్తున్న సిబ్బందికి మధ్య లాభసాటి బేరసారాలు పుష్కలంగానే ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు బాధితులు లబోదిబోమంటున్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

అద్దంకి మేజర్‌న్యూస్: విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి పట్టణంలో బుధవారం జరిగే పలు కార్యక్రమాలకు హాజరు కాను నట్లు కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఉదయం 10 గంటలకు సింగరకొండ రహదారులో అగ్నిమాపక కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.10 30 గంటలకు ఎన్ఎస్పీ కార్యాలయ ఆవరణలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన, 11 గంటలకు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలతో మే రెండవ తేదీ అమరావతి పునః నిర్మాణ ప్రారంభ వేడుక సన్నాహ సమావేశ కార్యక్రమానికి, అనంతరం 11:30 కు ఎన్ ఎస్ పి కార్యాలయ ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొంటారని తెలిపారు.

## పాన్ ఇండియా కారణంగా చిన్న సినిమాలకు ఆదరణ కరువు

**నటి పోలిశెట్టి శివపార్వతి**



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రస్తుత పరిస్థితులలో పాన్ ఇండియా కారణంగా చిన్న సినిమాలకు ఆదరణ కరువైందని ప్రముఖ తెలుగు సినీ నటి పోలిశెట్టి శివ పార్వతి అన్నారు.భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామంలో పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయ నాటకోత్సవాల సందర్భంగా విచ్చేసిన శివపార్వతి మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నాటక రంగం గతంలో మాదిరిగా ఆదరణకు నోచుకోలేక పోతున్నదని తెలిపారు. తాను రంగస్థలం నుండి ఈ స్థాయికి ఎదిగినట్లు ఆమె పేర్కొన్నారు.తాను తెనాలిలో పుట్టి పెరిగానని 1975 నుండి రంగస్థలంపై నాటక ప్రదర్శనలు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. పరుచూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాటక పోటీలలో పాల్గొన్నానని, పరుచూరి బ్రదర్స్ ఆశీస్సులతో సినిమా రంగ ప్రవేశం జరిగిందన్నారు. 1993లో సురేష్ ప్రొడక్షన్స్ డి రామానాయుడు నిర్మించిన,హీరో శోభన్ బాబు నటించిన" సర్పయాగం" సినిమా ద్వారా తన సినీ రంగ ప్రవేశం జరిగిందన్నారు. అప్పటి నుండి సీనియర్ ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు,శోభన్ బాబు, కృష్ణ, కృష్ణంరాజు, చిరంజీవి, బాలకృష్ణ వంటి పలువురు హీరోల సినిమాలలో తాను నటించినట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు 280 సినిమాలలో నటించినట్లు పేర్కొన్నారు. పరు చూరి రఘుబాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుచూరి వెంకటేశ్వరరావు బ్రదర్స్ నాటక రంగ కళాకారులను ప్రోత్సహించటం కళాకారులకు వరం లాంటిదన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి పరుచూరి వెంకటేశ్వరరావు భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామంలో నాటక పోటీలు నిర్వహించడం వారికే సాధ్యమన్నారు.ఏది ఏమైనా రానున్న రోజుల్లో నాటక రంగం,సినీ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని శివపార్వతి ఆశాభావం వ్యక్తపరిచారు.

## మహిళా సంఘాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి



నగరం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు మహిళా సంఘాలు ప్రధాన భూమికగా మారాలని, ప్రతి ఒక్కరి ఆరోగ్యం, పిల్లల భవిష్యత్ కోసం ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానిక ఎపిఎం ఎన్‌జె కృపాసాగర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పూడివాడ గ్రామ రైతు సేవా కేంద్ర పరిధిలోని ప్రకృతి వ్యవసాయ మండల కనర్వెజెన్స్ సమావేశానికి స్థానిక మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి. వాణిశ్రీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో నేల ఆరోగ్యంగా ఉంటుందని, రైతులు తమ పొలాలను 365 రోజులూ తవ్వి ఉంచటం, పంట వైవిధ్యతను ప్రోత్సహించటం, తక్కువ లోతులో దున్నటం, దేశీ విత్తనాల వినియోగం ద్వారానే సాధ్యపడుతుందన్నారు. మాస్టర్ ట్రైనర్ ఎన్. ప్రకాష్ పిఎండిఎస్, నేల తల్లి వీడియోలను ప్రదర్శించగా, ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పలువురు రైతులను సత్కరించారు. సమావేశంలో రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్. విజయ్‌బాబు, విఏఏలు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఆయా గ్రామాల విఓఏ, ఎపిసిఎన్ఎఫ్ సైబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి సభను విజయవంతం చేయాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: వచ్చేనెల రెండవ తేదీ శుక్రవారం భారతదేశపు ప్రధాని నరేంద్ర మోడీ అమరావతికి విచ్చేస్తున్న సందర్భంగా మంగళవారం చెరుకుపల్లిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అధ్యక్షతన కూటమి నాయకులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారి ప్రధానమంత్రి మన రాష్ట్రానికి వస్తున్నారు. కావున మండలం లోని నాయకులందరూ కలిసికట్టుగా పనిచేసి కార్యకర్తలను అభిమానులను కలుపుకొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల డిస్టిబ్యూ టర్ కమిటీ అధ్యక్షులు ఎమ్మార్ కే మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, చెల్లు రవికు మార్, బిజెపి నాయకులు సత్యనారాయణ, టిడిపి నాయకులు చిరంజీవి రెడ్డి, ఈ ఊరు దుర్గా ప్రసాద్, నాగేందర్ రెడ్డి, గాదే సాంబయ్య, ఆలపాటి నరేంద్ర, బాబురావు తరులు పాల్గొన్నారు.



## కేసాని లక్ష్మణరావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే


బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలం లోని నందిరాజుతోట గ్రామానికి చెందిన కాసాని లక్ష్మణ రావు ఇండియన్ ఆర్మీ లొ విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా శనివారం మరణించగా సోమవారం ఉదయం వారి పార్థివ దేహం గ్రామానికి చేరుకోంది. నందిరాజ్ తోట గ్రామవాసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ కు సమాచారం ఇవ్వగా మంగళవారం నందిరాజ్ తోట గ్రామానికి వెళ్లి కాసాని లక్ష్మణరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ. కాసాని లక్మణ రావు కుటుంబానికి టీడీపీ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రధాని సభకు వచ్చేవారికి ఏర్పాట్లు చేయాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేయుచున్న విచ్చేయు చున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సభకు తరలివచ్చే డ్వాక్రా మహి ళలకు అధికా రులు అన్ని ఏర్పాట్లు చేయాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసిందని తెలిపారు.సభకు వచ్చే మహిళల కోసం తాగునీరు ఆహారం ఏర్పా ట్లు చేయాల న్నారు.ప్రధాని సభకు వచ్చే వారం దరూ వారి కేటాయించిన ప్రాంతాల్లోనే ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, కార్యక్రమంలో ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## రాతి ముఖమండపానికి 2.30 లక్షలు విరాళం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ రాతి ముఖ మండప నిర్మాణానికి అద్దంకి పట్టణానికి చెందిన దివంగత ఊటుకూరు నాగయ్య వెంకటసుబ్బమ్మ దంపతుల కుమారుడు ఊటుకూరు కృష్ణ సుభాన్ ప్రసన్న రాజ్యలక్ష్మి దంపతులు 2.30 లక్షలు విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ మదమంచి తిమ్మానాయుడికి మంగళవారం అందించారు.

## ఎత్తిపోతల పథకాలను సకాలంలో పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** విధంగా తిమ్మాయిపాలెం, కామేపల్లి, తంగేడుమిల్లి, కోటావారిపాలెం, కొణిదిన, గుంటుపల్లి ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. మణికేశ్వరం, కొంగపాడు ప్రాంతాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటుకు కావాల్సిన కార్యచరణ వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అసంపూర్తిగా ఆగిపోయిన ఉప్పలపాడు, తమ్మాపురం ఎత్తిపోతల పథకాలను కూడా వెంటనే పూర్తి చేయాలని, అందుకు అవసరమైన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టర్లను కోరారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాల నిర్మాణాలకు సంబంధించి... ఎటువంటి నిధుల కొరతా లేకుండా చూసి.., సకాలంలో పనులు పూర్తయ్యేలా ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఐడీసీ) అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. కార్యక్రమంలో ఐడీసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ.భాగ్యలక్ష్మీ, డిప్యూటీ ఇంజనీర్ ఎస్.కే. సిరాజ్ అహ్మద్ తో పాటు పలువురు రైతులు, ఐడీసీ, జలవనరుల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వెలిగొండ పూర్తితో ప్రకాశం సస్యశ్యామలం

**మొదటి పేజీ తరువాయి** ఏర్పాటు ద్వారా జిల్లాలో కిడ్నీ భాదితులను ఆదుకోవడానికి సిఎస్ఆర్ నిధులను రాబట్టాల్సిన అవసరం ఉందన్నారు. కనిగిరి నియోజకవర్గంలో 1.70 నుండి 6.40 మధ్య పిపిఎంతో ఫ్లోరిడ్ సమస్య వల్ల అత్యధిక కిడ్నీ వ్యాధులు వస్తున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో కొండపిలోని మర్రిపూడి మండలంలో పూర్తి స్థాయిలో సురక్షిత తాగునీరు అందించాల్సిన అవసరం ఉంది. ఎర్రగొండపాలెంను నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏస్పిరేషన్ బ్లాక్‌గా గుర్తించి 6 ముఖ్యమైన సూచీలలో ప్రగతికి మార్గ నిర్దేశం చేసిందని, ఎర్రగొండపాలెంలో ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలలో గర్భిణి స్త్రీల రక్షణ కోసం రిజిస్ట్రేషన్ 91 శాతం, జనాభాలో మధుమేహం, బీపీ పరీక్షలు 81 శాతం గర్భిణి మహిళల కోసం పోషక బలవర్ధక ఆహారం 100 శాతం వ్యవసాయ సాయిల్ హెల్త్ శాంపిల్ సేకరణ అనంతరం కార్డుల జారీ 45 శాతం సామాజిక అభివృద్ధిలో భాగంగా స్వయం సేవ బృందాలకు రివాల్వింగ్ ఫండ్ 60 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని అధికారులు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు ద్వారా ఏస్పిరేషన్ బ్లాక్ పనితీరును నీతి ఆయోగ్ పర్యవేక్షిస్తుందన్నారు. రాష్ట్రంలో 51 మండలాలను కరువు మండలాలుగా గుర్తించి నోటిఫికేషన్ ఇవ్వగా, అందులో 37 మండలాల్లో తీవ్ర కరువు ఏర్పడితే అందులో ప్రకాశం జిల్లాలో 11 ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో 2వ తేదీ మే 2025న కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రధాని నరేంద్ర మోడీ అమరావతిలో 1 లక్ష కోట్ల రూపాయల రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా ప్రజలు భారీగా తరలి వచ్చి స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. మన జిల్లాకు త్రాగు నీరు, ఫ్లోరిడ్ ప్రభావిత ప్రాంతాలలో సహాయం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానసిక పుత్రిక పి4 స్ఫూర్తితో కొన్ని ప్రఖ్యాత కేంద్ర ప్రభుత్వ మరియు ప్రైవేట్ వ్యాపార, సేవా సంస్థలను తీసుకురావడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఫ్లోరిడ్ సమస్యకు చరమగీతం పడితేనే వికసిత భారత్, స్వర్ణఆంధ్రలో ప్రకాశం జిల్లా భాగస్వామ్యం కాగలదు. ఈ పాత్రికేయుల జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి వెంకటేశ్వరరావు, సమావేశంలో వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆది శంకరాచార్యుల చిత్రపటంతో శోభాయాత్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్: వేదం శివ స్వరూపమని వేదమే శివుడు శివుడే వేదంగా భావించి వేదాన్ని పరిరక్షించుకోవడం ద్వారా ఇటు పదితరాలు, అటు పది తరాల వంశస్తులు స్వర్గానికి వెళతారని వేదస్మార్త ప్రవర్తక విద్వత్ పరీక్షా పరిషత్ ప్రముఖ వేద పండితులు వేద వశిష్ట తెలిపారు. ఒంగోలు కేశవస్వామి పేటలోని లలితాశ్రమంలో మంగళవారం ఉదయం జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షులు గుడ్లదొన మురళికృష్ణ మాట్లాడుతూ మే నెల రెండు, ముడు తేదీలో శుక్ర, శనివారాలలో వేద సభలను ప్రకాశం జిల్లా ఒంగోలు కేశవ స్వామి పేట శివాలయం ఎదురు శ్రీ లలితా జ్ఞానపీఠములో ప్రముఖ వేద పండితులు వంగల కృష్ణమూర్తి అవధాని, పిన్నెల్లి చంద్రశేఖర్ అవధాని, వారి ఆధ్వర్యంలో వేద విద్యార్థులకు వేద పరీక్షల నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సలహాదారుల ఆలూరి రామారావు, పురోహితులు భారతుల శ్రీనివాసశాస్త్రి. సభ్యులు కాలభైరవ ఉపాసకులు మైనంపాటి సాయి కుమార్, ఓరుగంటి ప్రసాద్ తదితులు పాల్గోన్నారు,




# ప్రధాని పర్యటనకు ప్రజలను సురక్షితంగా తరలించాలి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్రమోడీ మే 2వ తేదీ అమరావతి పర్యటన సందర్భంగా హాజరయ్యే ప్రజలను సురక్షితంగా తరలించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి ప్రధానమంత్రి అమరావతి పర్యటన నేపథ్యంలో ప్రజలను తరలించడానికి తీసుకోవలసిన చర్యలపై మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ వీక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నుండి 16 వేల మంది ప్రజలను అమరావతి కార్యక్రమానికి తరలించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా నుండి ప్రజలను తరలించడానికి రవాణా సౌకర్యం కోసం 350 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 50 శాతం మంది మహిళలు 50 శాతం పురుషులకు సీట్లు కేటాయించాలని చెప్పారు. బస్సులను 1వ తేదీ రాత్రికి అధికారులు కేటాయించిన ప్రాంతాలకు చేరుకోవాలని చెప్పారు. గ్రామాల నుండి బస్సులు 2వ తేదీ ఉదయం 9 గంట లకు బయలుదేరే విధంగా అన్ని రకాలు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. మధ్యాహ్నం 12 గంటలకు అమరావతికి చేరుకోవాలని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బస్ ల్లో మహిళా పోలీసులు, ఆశా వర్కర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను సహాయకులుగా ఏర్పాటు చేయాలని అధికారులకు చెప్పారు. తిరిగి వారి గ్రామాలకు వచ్చే వరకు కూడా అధికారులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. వారికి భోజన సౌకర్యాలు, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరోగ్య



సమస్యలు తలెత్తకుండా వెళ్లే మార్గాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సమాచారాన్ని తెలుసుకోవాలని అధికారులకు చెప్పారు. బస్సులు గుంటూరు కాజా టోల్ ప్లాజా మీదుగా వెస్ట్ బైపాస్, కొండవీటివాగు, వెలగపూడి పార్కింగ్ ప్రదేశానికి వెళ్లాలని చెప్పారు. జిల్లాలో మే 1వ తేదీన పెన్షన్లు పంపిణీ చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈనెల 30వ తేదీన పంచాయతీ కార్యదర్శులు పెన్షన్ సొమ్మును బ్యాంకులో డ్రా చేసుకొని భద్రపరుచుకోవాలని చెప్పారు. పెన్షన్ల పంపిణి సక్రమంగా చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, గనుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్, జిల్లా రిజిస్ట్రార్ సాయి తేజ, జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్ , జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదాన్ని అంతం చేయాలి

### కాశ్మీర్ మృతులకు ఏపిఈజేయు, ఎంసిఏ ఘన నివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఏపిఈజేయు, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నగరంలోని ఎంసీఏ భవన్ వద్ద నుంచి చర్చి సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. ఉగ్రవాదులు నశించాలి, భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదలు చేశారు. ఈ సందర్భంగా ఏపిఈజేయు రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి, ఎంసిఏ భవన్ అధ్యక్షులు అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అమరులైన జవాన్ల ఆత్మ శాంతి కలిగించేలా కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులు ఉరితీయాలని, పాకిస్తాన్ కి వెళ్లే సింధు జలాలను బందు చేయాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆత్మ శాంతి కలగాలని, అలాగే గాయపడిన భారతీయులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉబ్బా అశోక్, ఉపాధ్యక్షులు శైలజ, ఉమాయన్ భాష, ఎంసిఏ సెక్రటరీ రాజశేఖర్, జాయింట్ సెక్రెటరీ ప్రతాప్ రెడ్డి, కోరుకొండ సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు ఇత్తేకర్ భాష, అశోక్, తిరుమలశెట్టి శ్రీను, రాయపాటి జగదీష్, చిక్కాల కిరణ్, కిషోర్, శివ, టివి9 రాజు, బెల్లం అనిల్ బాబు, రవితేజ, ఆచారి, శేషు, రాఘవ, మారుతీ, కళాంజలి సుబ్బారావు, భైరపునేని శ్రీనివాసరావు, అన్వర్ భాష, పసుపులేటి సాయి, కాళేష వలి, సిహెచ్ కిషోర్, పలువురు జర్నలిస్టు సభ్యులు పాల్గొన్నారు.



## డివిజన్లలో సమస్యలను నా దృష్టికి తీసుకురండి

### సాధికార సభ్యులతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: డివిజన్లలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో 21, 31, 49, 46 డివిజన్లలోని కుటుంబ సాధికార సభ్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ నేతలకు అన్నీ విషయాలుపై దిశానిర్ధేశం చేశారు.

## మేడే ఘనంగా నిర్వహించాలి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో మే డేను ఘనంగా నిర్వహించనున్నాట్లు ఎ.ఐ.టి.యు.సి నియోజకవర్గం కార్యదర్శి కోటం శెట్టి హను మంతరావు తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడ మేడే కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహస్తున్నట్లు హనుమంతరావు తెలిపారు. ఒకటో తేదీ ఎనిమిది గంటలకు కురిచేడు రోడ్‌లోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి పొదిలి రోడ్డు, అద్దంకి రోడ్డు, పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగుతుంది.

## పేస్ విద్యార్థినికి రూ.22 లక్షల భారీ వార్షిక వేతనంతో ఉద్యోగం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఫైనల్ ఇయర్ చదువుతున్న పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్యశ్రీ బెంగళూరుకు చెందిన ప్రముఖ ఈ కామర్స్ సంస్థ మీషో కంపెనీలో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీరుగా రూ 22లక్షల భారీ వార్షిక వేతనంతో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో అద్దంకి గ్రామానికి చెందిన ఈ పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్య శ్రీ 22 లక్షల భారీ వార్షిక వేతనంతో మా కళాశాల నుండి ఎంపిక అవ్వటం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కేష్ మాట్లాడుతూ ఇంత భారీ వార్షిక వేతనంతో ఎన్ఐటి ఐఐటి విద్యార్థులకు డీటుగా



మా కళాశాల విద్యార్థిని సెలెక్ట్ అవటం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్యశ్రీ తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అమ్మాయి పేస్ కళాశాలలో చదవబట్టి ఉద్యోగం తెచ్చుకుందని అలాగే ఈ ఉద్యోగానికి కావలసిన నాణ్యమైన చదువును ట్రైనింగ్‌ని అందించినందుకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్‌కి, అధ్యాపకులకి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ డిపార్ట్మెంట్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మిషన్ డైరెక్టర్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. గిరిబాబు, అధ్యాపకులు పాల్గొని అభినందించారు. చివరిగా ఎంపికైన విద్యార్థిని మాట్లాడుతూ మా కళాశాల వారు మొదటి సంవత్సరం నుంచి ఇస్తున్న ఈ నాణ్యమైన ట్రైనింగ్ వలన నేను ఈ ఉద్యోగాన్ని సాధించడం జరిగిందని అలాగే నాకు ఈ ఉద్యోగ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగాధిపతి విభాగధిపతి డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కే.రూప అక్కేష్‌కి ట్రైనింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## కుంభాభిషేకం ఆహ్వాన ప్రణాళికలు సిద్ధం

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కుంభాభిషేకానికి అన్ని రకాల ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఆలయ ముఖ మండపం పనులు తుది దశకు చేరాయి. ఇప్పటికే గోడ పత్రిక, ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాలు పూర్తయి మొదటి రెండవ పత్రికలను క్షేత్రాధిపతి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం వద్ద, గ్రామ దేవత పోలేరమ్మ దేవస్థానం వద్ద ఉంచారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, విజయవాడ జిల్లాల్లోని ప్రముఖులు, దాతలను ఆహ్వానించేందుకు 15 మంది ఔత్సాహిక మహిళా భక్తులచే పసుపు, కుంకుమతో ఆహ్వాన పత్రికలు సిద్ధం చేస్తున్నారు. ఏ ఒక్కరినీ మరిచి పోకుండా అనుకున్న వారందరికి ఆహ్వానాలు అందేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వార్షిక తిరునాళ్ళ మాదిరిగా కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు సహాయ కమీషనర్ మదమంచి తిమ్మానాయుడు వెల్లడించారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో బంగారు పతకాలు



బాపట్ల, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా పరవాడలో ఒకటవ రాష్ట్రస్థాయి కుడో పోటీలు( ది. 27-04-25)న ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఆలూరి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుడో కాం బాబ్ మార్షల్ ఆర్ట్స్ పోటీలకు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా తరపున 11 సంవత్సరంల బాలుర విభాగంలో కె.షణ్ముఖ, 12 సంవత్సరాల బాలురు విభాగంలో శ్రీ కృష్ణ బంగారు పతకాలు గాజువాక బిజెపి కన్వీనర్ కరణం నర్సింగరావు చేతుల మీదుగా అందుకున్నారు. వీరు మే నెలలో పూణేలో జరగనున్న జాతీయ పోటీలకు అర్హత సాధించినట్లు బాపట్ల జిల్లా కుడో రాష్ట్ర అధ్యక్షులు ఆలూరి శశిధర్, కోచ్ కె. దివ్య తేజ మంగళవారం ఆయన నివాసంలో జరిగిన అభినందన సభలో తెలియజేశారు. ఈ అభినందన సభలో ఆంధ్రప్రదేశ్ కుడో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అడే కిరణ్ కిషోర్, జనరల్ సెక్రెటరీ బి.రవిబాబు, ట్రెజరర్ ఎ. అనురాధ విజేతులను అభినందిస్తూ జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించాలని ఆశీర్వదించారు. విజేతల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గాయత్రి స్థూపం ఆవిష్కరణ





కర్లపాలెం, మేజర్‌న్యూస్: భూమి,అగ్ని,జలం , వాయువు,ఆకాశం మొదలగు పంచ భూతముల సమూహము గాయత్రి దేవి అని ఆమెను ఆరాధించడం వల్ల విశ్వ కల్యాణం జరుగుతుందని రాజ్యలక్ష్మి అన్నారు. కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామంలో పారం వెంకట ప్రసూనాంబ సునందనరావు దంపతుల సహకారంతో గాయత్రి స్తూప ఆవిష్కరణ పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. గాయత్రి మహా యజ్ఞం నిర్వహించి స్థూపంలో ఆవిష్కరించారు. భక్తులకు అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గాయత్రి మహా మంత్రమును అనుష్ఠానం,యజ్ఞము చేయడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది అనేక సమస్యల నుంచి బయట పడతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గురపసాల వెంకటేశ్వరమ్మ,మాజీ ఎంపీపీ తాతా లీలా వరప్రసాద్, మాజీ సర్పంచ్ అల్లపర్తి సాంబశివరావు, కిషోర్, మణికుమార్,తాతా చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులను రంజింపజేసిన పరుచూరి రఘుబాబు నాటకోత్సవాలు







## మూడో రోజుకు చేరిన నాటకోత్సవాలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలం లోని పల్లెకోన గ్రామంలో పరుచూరి రఘు బాబు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరుచూరి రఘుబాబు స్మారక 35వ జాతీయ నాటకోత్సవాలు మంగళవారం నాటికి మూడో రోజుకు చేరాయి. కళాకారులు ప్రదర్శించిన నాటకాలు, నాటికలు ప్రేక్షకులను రంజింపజే శాయి. మొదటి ప్రదర్శనగా హైదరాబాద్ వారి శివప్రసాద్ దర్శకత్వం, కొల్లా రాధాకృష్ణల ఆధ్వర్యంలో అన్నదాత నాటకాన్ని ప్రదర్శించారు. అన్నం పెట్టే రైతు నోట్లో అందరూ మట్టి కొట్టే వాళ్లే,ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టాలు గిట్టుబాటు ధరలు లేక పెట్టుబడులు రాబట్టుకోలేని దుస్థితి, పాలకుల మొసలికన్నీరు, వ్యాపారుల మోసాలు రైతు జీవితాన్నిఅతలా కుతలం చేస్తున్నాయి. సామాజికంగా రైతులను చిన్నచూపు చూస్తున్నారు. అప్పులలో కూరుకు పోతున్న రైతులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటున్నారు. మాఫియా ముఠాలు దయనీయ స్థితిలో ఉన్న రైతులను గంజాయి పండించే ప్రయత్నం చేస్తు న్నాయి. రైతులను దోషులుగా చట్టం ముందు నిలబెడుతు న్నారు. రైతులు ఈ దుస్థితికి ప్రభుత్వమా వ్యాపారుల దళారీల!రైతాంగం మునుగడ ప్రశ్నార్థకం కావడం భారతదేశంలో వో గొప్ప విషాదం ఇదే "అన్నదాత "కథ సారాంశం. రెండవ ప్రదర్శనగా గంగోత్రి తమైంది ఈనాటికకు రచన డాక్టర్ చింతకింద శ్రీనివాసరావు దర్శకత్వం నాయుడు గోపి వ్యవహరించారు.

### 'పేగు రాసిన శాసనం'

కడుపున పుడితే అంతే ఇంకా ఆ పిల్లలు ఎంత ఘోరంగా ప్రవర్తించినా కన్నవారికి పర్వాలేదు పేగు తెంచుకుంటే చాలు ఆ సంతానం ఎన్ని దాస్తీకాలు చేసినా తల్లిదండ్రులు భరిస్తారు సొంతవారైతే వాళ్లు ఎంతటి వాళ్ళయినా అక్కున చేర్చుకుని తీరుతారు దృతరాష్ట్ర ప్రేమ అంటే ఇదే. ఇలాంటి గుడ్డి ప్రేమ తల్లిదండ్రులకు అవసరమా ఇలాంటి అభిమానం తల్లిదండ్రులకు ఉండవలసిందేనా తమ కడుపున పుట్టాడన్న ఒక మిషన్ మీద పనికిరాని పిల్లలను ఆదరించడం, గర్భవాసాన జన్మించలేదన్న ఒక్క సాకుతో ప్రేమగా సహాయం చేస్తున్న ఎందరినో తృణీకరించడం అమ్మానాన్నలకి ఎంతవరకు సబబు తల్లిదండ్రుల మీద దయలేని పుత్రుడిని ప్రేమించాలా పుత్రోత్సాహాన్ని అమ్మానాన్నలు పుత్రుడు పుట్టినప్పుడే తెంచేసుకోవాలా ఆ పుత్రుడు నానా యాతనలకు గురి చేస్తూ గర్విస్తూ గడిపేయాల ఇదే సమయంలో తమ కోసం చెమటలు చిందిస్తూ తమ పొలాల్లో పనిచేస్తున్న వారిని పూర్వపక్షం చేసుకోవాలా,ఇలాంటి మార్పు లేవు కన్నవారిలో రావాలని కోరుకుంటుంది ఈనాటిక అయిన వారు ఎవరైనా వాళ్లే తమ పిల్లల్ని సొంత వారైనా కానీ వారైనప్పుడు వాళ్లను కానీ వాళ్ళు గానే చూడాలని గోషిస్తుంది ఈనాటిక. కొత్త ప్రపంచానికి పెద్దలను మార్గదర్శనం చేయించమంటుంది ఈనాటిక అదే 'పేగు రాసిన శాసనం' సారాంశం. మూడవ ప్రదర్శనగా గురజాడకళా మందిర్ విజయవాడవారిచే 'మహాప్రస్థానం' నాటిక ప్రదర్శితమైంది. రచన యం సంజీవి, దర్శకత్వం పిళ్ళా నటరాజ్ నిర్వహించారు. ఈ నాటకోత్సవాలకు ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయాలి: ఎమ్మెల్యే




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం శాసన సభ్యులు వారి క్యాంప్ కార్యాలయంలో ఐడీసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలకు వెంటనే తగిన మరమ్మత్తులు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిదంగా నూతన ఎత్తిపోతల పథకాలకు తగిన ప్రత్తిపాధనలు సిద్ధం చేయాలని అన్నరు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎత్తిపోతల పథకాలను పూర్తిగా విస్మరించి రైతులకు తీవ్ర అన్యాయం చేశారని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రైతుల కనీస అవసరాలు తీర్చడానికి నడుం బిగించింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ.ఈ బాగ్య లక్ష్మి, డి.ఈ.ఈ సిరాజ్ అహ్మద్ , వేగేశన కిషోర్ రాజు,మాజీ బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

పామూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కును తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు బాధితులకు పంపిణీ చేశారు. మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన చీమలదిన్నె వరలక్షమ్మకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి కింద మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్కును వారి కుమార్తె దేవరకొండ కొండమ్మకు అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తూర్పు కోడిగుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండబాబు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, బొల్లా నరసింహారావు, చుంచు కొండయ్య, యిర్రి కోటిరె డ్డి, దారపనేని మాధవరావు, గడ్డం రాజేంద్ర, పోతయ్య, చెన్నకేశవులు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ తోటలో మంటలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులోని ఎంపీడీఓ కార్యాలయం వెనుక వైపున ఉన్న జామాయిల్ తోటల్లో మంగళవారం మంటలు చెలరే గాయి. కందుకూరు అగ్నిమాపక కేంద్రం అధికారి బి.వెం కటేశ్వర్లు ఆధ్వర్యంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది మం టలు ఆర్పారు. ఎస్.ఎఫ్.ఓ వివరాల మేరకు ఉలవపా డుకు చెందిన జి.రామయ్య అనే రైతుకు చెందిన సుమారు 1.80 సెంట్ల జామాయిల్ తోటలో మంటలు చెలరేగడం తో సుమారు 150000 రూపాయలు నష్టం జరిగి ఉండవచ్చని తెలిపారు. ఆకతాయికులు పొగ త్రాగడం వల్ల మంటలు చెలరేగి ఉండవచ్చని తెలిపారు. కార్యక్ర మంలో అగ్నిమా పక సిబ్బంది ఎల్.ఎఫ్ రామకృష్ణ, బి.ఓ.పి.బి రమేష్ బాబు, ఎఫ్‌ఎంలు శ్రీనివాసులు, ఆర్.సురేష్ పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని హిందూ చైతన్య వేదిక, సమరసత సేవా ఫౌండేషన్ విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మే నెల 18వ తేదీ జరుగు గరువుపాలెం హనుమాన్ విగ్రహం వద్ద నుండి నగరం హనుమత్ దేవాలయం వరకు జరుగు శోభాయాత్రని జయప్రదం చేయాలని సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా దేవాలయాల ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. పోటుమెరక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కరపత్రాన్ని పెద్దలకు ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుడు లోక రక్షకుడు అందుకే ప్రతి గ్రామం శివారులలో హనుమత్ విగ్రహాలని ఏర్పాటు చేసుకుంటున్నామని తెలియజేశారు హిందువుల ఐక్యతను తెలియజేసే విధంగా మే 18 జరుగు శోభాయాత్రలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మే 18 సాయంత్రం నాలుగు గంటలకు గరువుపాలెం హనుమాన్ విగ్రహం వద్ద సభ జరుగుతుందని దీనిలో హిందూ ధర్మ రాష్ట్ర పెద్దలు పాల్గొంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ, అర్చకులు కట్టా మహేష్ క్రోసూరు వీరరాఘవయ్య, సనకా శ్రీనివాసరావు కామరాజు గడ్డ లోకేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లలిత్‌సాగర్‌ను కలసిన మూలంరెడ్డి ప్రసాద్‌రెడ్డి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలం బొద్దికూరపాడు గ్రామానికి చెందిన మూలం రెడ్డి ప్రసాద్ రెడ్డి ఇటీవల వైసీపీని వీడి సెంట్రల్ కోల్ అండ్ మైన్స్ మినిస్టర్ కిషన్ రెడ్డి, ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌ల సమక్షంలో బిజెపి తీర్థం పుచ్చుకున్న విషయం తెలిసిందే. కాగా బిజెపి లో చేరిన తరువాత మొదటిసారిగా దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌ను నరసరావుపేటలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గౌతమ బుద్ధుని ప్రతిమ అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా దర్శి నియోజకవర్గంలో కూటమిని బలోపేతం చేసే విధంగా తన వంతు పూర్తి సహకారం అందిస్తా నని డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కు స్పష్టమైన హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ప్రసాద్‌రెడ్డి బిజెపిలోకి చేరడ ంతో త్వరలో తాళ్లూరు మండలంలోని ప్రసాద్ రెడ్డి అభి మా ఓనులు భారీగా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# మే 4న నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి



**అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**జిల్లాకలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వచ్చే నెల 4వ తేదీన జిల్లాలో నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ పరీక్షకు మొత్తం 1473 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు ఆమె చెప్పారు. ఇందుకోసం ఒంగోలు నగరంలోని కేంద్రీయ విద్యాలయ, జవహర్ నవోదయ, దామచర్ల సక్కుబాయమ్మ మహిళా డిగ్రీ కాలేజ, దామచర్ల ఆంజనేయులు పాలిటెక్నిక్ కాలేజ, డిఆర్ఆర్ఎం మున్సిపల్ స్కూల్‌లను కేంద్రాలుగా ఎన్‌టిఏ ఎంపిక చేసిందన్నారు. ఈ 5 కేంద్రాల్లో పరీక్షలు సజావుగా జరిగేందుకు భద్రతా పరమైన చర్యలతో పాటు అభ్యర్థులకు అవసరమైన రవాణా సౌకర్యము, పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, వైద్య శిబిరం, విద్యుత్, పారిశుధ్యం, దివ్యాంగుల కు వీల్ చైర్స్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భద్రత, ప్రశ్నాపత్రాల ఓపెనింగ్, అభ్యర్థుల తనిఖీలు, తదితర విషయాల్లో ఎన్‌టిఏ మార్గదర్శకాలను ఎలాంటి నిర్లక్ష్యము లేకుండా పాటించాలని కలెక్టరు ఆదేశించారు. ఇన్విజిలేటర్లకు అవసరమైన శిక్షణ గురువారం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పరీక్షల సిటీ కో-ఆర్డినేటర్‌కు ఆమె సూచించారు. అభ్యర్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణాన్ని కల్పించే భాధ్యత ఆయా సెంటర్ల సూపరింటెండెంట్లపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వరరావు, డిఆర్వో చి. చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టరు సహదిత్ వెంకట త్రివినాగ్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, డిపివో వెంకట నాయుడు, డిఈవో కిరణ్ కుమార్, సిటీ కో-ఆర్డినేటర్, ఎన్‌టిఏ నోడల్ ఆఫీసర్ మనీష్ కుమార్, సెంటర్ సూపరింటెండెంట్లు, విద్యుత్, మున్సిపల్, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల వద్ద రేట్లు తెలిపే బోర్డును ఏర్పాటు చేయాలి

**జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా చీమకుర్తిలోని సత్యసాయి ఏజెన్సీస్ భారత్ పెట్రోలియం పెట్రోల్ బంకును జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నందు గల మౌలిక సదుపాయాలు అయిన డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, ఎయిర్ కంప్రెసర్ మిషన్ మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్ నందు రేట్లు వివరములు తెలుపు బోర్డు లేనందున పెట్రోల్ బంక్ వారికి తగు సూచనలు చేశారు. అదేవిధంగా ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు చీమకుర్తి మండల తహసిల్దార్ బ్రహ్మయ్య పాటిమీద పాలెంలోని గవర్నమెంట్ ఆర్వో వాటర్ ప్లాంట్ నందు గల మినరల్ వాటర్ ను పి. హెచ్ మరియు టీడీఎస్ టెస్ట్ లు నిర్వహించి వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు తగు సూచనలు చేశారు మరియు గంగవరం రోడ్డు నందు గల వసుంధర ఫైర్ క్రాకర్స్ షాపును తనిఖీ చేశారు. అదేవిధంగా చీమకుర్తి పట్టణంలోని సాయినాథ్ గ్యాస్ ఏజెన్సీ గోడౌను సందర్శించి అందులో గల సిలిండర్ల వివరాలను మరియు రికార్డులను తనిఖీ చేశారు మరియు సివిల్ సప్లై గోడౌన్ సందర్శించి గోడౌన్ నందు గల నిత్యావసర సరుకుల వివరాలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు, K3K థియేటర్‌ను సందర్శించి హాలు నందు గల ఫైర్ సేఫ్టీ మరియు టాయిలెట్స్ ను పరిశీలించారు మరియు విద్యానగర్ నందు గల రైస్ మిల్లు మరియు బంగారమ్మ తోపు నందు గల ఎఫ్‌పి షాపును సందర్శించి స్టాక్ వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట చీమకుర్తి మండల తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసిల్దార్ రాజలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, ఆరుడబ్ల్యూఎస్ ఇంజనీర్ శాంతి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదిన వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్: కుప్పం నియోజక వర్గ సమన్వయ కమిటీ చైర్మన్, తూర్పు రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ జన్మదిన వేడుకలు స్థానిక అన్న క్యాంటీన్ నందు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించడం జరిగింది. కందుకూరు టిడిపి పట్టణపార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ఆధ్వర్యంలో అన్నక్యాంటీన్ నందు కేక్ కటింగ్ చేసి, పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు ఎమ్మెల్సీగా గెలిచి చరిత్ర సృష్టించాడని అన్నారు. అలాంటి శ్రీకాంత్ ఆయురారోగ్యాలతో తెలుగుదేశం పార్టీకి ప్రజలకు మరిన్ని సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలకపాటి మధు, గద్దం మాలకొండయ్య,వడ్లెల్ల రవిచంద్ర, పువ్వాడి కోటయ్య, రావూరి రామకోటయ్య,కొత్తూరి సుధాకర్, ముప్పవరపు వేణు, తెలుగు యువత నాయకులు పొడపాటి మహేష్, పోకూరి రాంబాబు, గుర్రం మధు, చవిడిబోయిన కృష్ణ, చుండూరి శ్రీకాంత్ మురారిశెట్టి సుధీర్, కోట కిషోర్, చక్కా కేశవరావు, ఇస్కాల మధు,శివ,మనోహర్, పార్టీ నాయకులు ,కార్యకర్తలు, శ్రీకాంత్ స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలసిన వక్ఫ్‌బోర్డు సిఈఓ షేక్ మహమ్మద్ అలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాను మంగళ వారం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సిఈఓ షేక్ మహమ్మద్‌అలీ కలిశారు. ప్రకాశం భవనంలోని కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.అనంతరం జిల్లాలోని వక్ఫ్‌భూముల స్థితిగతులపై ఇరువురు చర్చించారు.

# మే2న ప్రధాని మోదీ పర్యటన విజయవంతం చేద్దాం


**రాజధాని పునఃనిర్మాణంతో అభివృద్ధికి ఊపిరి**

**వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ రాజన్**



పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మననందరిదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీక ఆంధ్రుల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణంతో అభివృద్ధికి పునాదులు పడనున్నాయని ఆంధ్రప్రదేశ్ వన్యకుల క్షత్రియ చైర్మన్, పర్చూరు నియోజకవర్గ పరిశీలకులు రాజన్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాజధాని అభివృద్ధి పునర్నిర్మాణ శంకుస్థాపన నేపథ్యంలో ప్రధాని మోదీ పర్యటన విజయవంతం కోసం పర్చూరు నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది ఈ సందర్భంగా పరిశీలకులు రాజన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం అమరావతి అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళికలు రచించారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో తెలుగు వారంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు. సభకు తరలివచ్చే ప్రజలకు అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి విచ్చేయుచున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఇంటికొకరు తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న నరేంద్ర మోదీకి స్వాగతం పలకడం ప్రజల కర్తవ్యంగా భావించి స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, తిరుమల శెట్టి శ్రీహరి,పొద వీరయ్య చౌదరి, నల్లపునేని రంగయ్య, తాటి నాగేశ్వరరావు, నాయకులు కామేపల్లి హరిబాబు, సుందర్ రావు, రజాక్, జనార్ధన్, సురేష్, సురేంద్రబాబు, సీతయ్య, తారక రామారావు, నాగేశ్వరరావు, బంగారు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన ఏఎంసి చైర్మన్ ఇమాంశ



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన కేవిఎన్ నారాయణరెడ్డిని మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాం సాహెబ్, టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కమిషనర్ కు పూలమాల వేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పంచాయతీ అభివృద్ధి పనుల పురోగతిపై కమిషనర్ నారాయణరెడ్డితో చర్చించారు. నగర పంచాయతీలో ముఖ్యంగా రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజ్, పారిశుధ్యం, వీధిలైట్లు పై ప్రత్యేకదృష్టి సారించాలని కోరారు.అందుకు స్పందించిన కమిషనర్ వీలైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కమిషనర్ నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో టిడిపి నాయకులు షేక్ మస్తాన్ వలీ, ముల్లా జిలాని, ముల్లా షబ్బీర్, రాయపాటి మస్తాన్వలి, షేక్ ఖాసిం, రబ్బాని, గౌస, రబ్బు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణ వయోపరిమితి సవరించాలి



దర్శి, మేజర్‌న్యూస్: స్థానిక ఎంపీడీవో ఆఫీస్ మీటింగ్ హాల్లో జరిగిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలపై దర్శి ఎంపీడీవో కృష్ణమూర్తి అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీకార్పొరేషన్ అర్హులైన వారి ప్రతిఒక్కరికి బ్యాంకు లింకేసుతో రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, లోన్ల ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద్ ప్రసాద్ మాదిగ, రాష్ట్ర దళితసేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్, ఎమ్మార్పీఎస్ దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ గంధం ఇర్మియ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలలో రాష్ట్ర ప్రభుత్వం 50సంవత్సరాలు ప్రకటించడం జరిగిందని, దాన్ని దళితసంఘాల నాయకులు ఆక్షేపం తెలియజేస్తూ అట్లాగే వయోపరిమితి 55 ఏళ్ళు పెంచాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలదళితులు పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## జిల్లా ట్రెజరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా కృష్ణ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ట్రెజరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మార్కాపురం సబ్ ట్రెజరీ అధికారి కృష్ణ ని మార్కాపురం ట్రెజరీ నుండి జిల్లా మహిళా కార్యదర్శిగా ఎంపికైన హేమలతని మంగళవారం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సభ్యులు ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు ట్రెజరీ కార్యాలయ ఆవరణలో సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగులకు సకాలంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సర్వీసు కార్యక్రమాలను చేయాలని ఈ సందర్భంగా వక్తలు ట్రెజరీ అధికారులకు తెలియజేశారు. ఇందులో పాల్గొన్న వారిలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మార్కాపురం తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బి.వి.శ్రీనివాస శాస్త్రి, వడ్లమాని శ్రీనివాసు, గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, గ్రేడ్ 3, గ్రేడ్ 4, పంచాయతీ విభాగాల కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది రామసుబ్బారెడ్డి, టైపిస్టు డిఇఓ మల్లికార్జున్ రెహమాన్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వీల్‌చైర్లు అందజేత



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్, రోటరీ క్లబ్ పిడుగురాళ్ల సహకారంతో అంగవైకల్యం ఉన్న పిల్లలకు వీల్ చైర్‌లను మంగళవారం సాయంత్రం రోటరీ జిల్లా గవర్నర్ కె.శరత్ చౌదరి, బాలకోటి రెడ్డి, విష్ణు బాబు చేతుల మీదుగా నలుగురికి అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ జిల్లా గవర్నర్ మాట్లాడు తూ దివ్యంగులకు ఇచ్చిన వీల్ చైర్లను తల్లిదండ్రుల సహకారంతో పూర్తిస్థాయి లో ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష కార్య దర్శులు ఏవి సురేష్ బాబు, వీ లక్ష్మణ స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ ప్రెసిడెంట్ గొల్లపూడి సీతారాం, మాజీ అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు, బట్ట మోహన్ రావు, సభ్యులు అక్కల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు




టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల లో భాగంగా మంగళవారం విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు చదవ దం, తప్పులు లేకుండా త్వరగా చదివే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే స్పోకెన్ ఇంగ్లీష్, తరగతి కథలు నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వాహకులు వర్ధన రాజు తెలిపారు. జూన్ 6వ తేది వరకు జరిగే వేసవి విజ్ఞాన తరగతులకు తల్లిదండ్రులు తమ పిల్లలను ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శాఖ గ్రంథాలయమునకు పంపించాలని వర్ధన్ రాజు కోరారు.

## ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సరికాదు



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మునిసిపల్ కౌన్సిలర్లు ఇటీవల జిల్లా కలెక్టర్ వెంకట మురళిను కలసి చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ ఇచ్చిన తీర్మానాన్ని నిలిపివేయాలి అంటూ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రాన్ని ఇవ్వడమే కాకుండా శాసనసభ్యులు ఎంఎం కొండయ్యపై అనవసరమైన అనుచిత వ్యాఖ్యలు చేసిన తెలుగుదేశం పార్టీ పట్టణఅధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావుపై దళిత బహుజన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె జిల్లాని మంగళవారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశల కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై తెలిసి తెలియకుండా మాట్లాడటం సరికాదన్నారు.

# టిడిపి బలోపేతానికి కష్టపడి పనిచేయండి: పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కష్ట పడి పని చేయాలని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చా రు. మండలంలోని వీరభద్రాపురం గ్రామంలో మంగళవారం టిడిపి సం స్థాగత ఎన్నికల కార్యక్రమం నిర్వ హించారు. వీరభద్రాపురం తెలుగు దేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పునాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు చీమలదిన్నే గురవయ్య, ప్రధాన కార్యదర్శి రామగిరి చిన్న సిద్దయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమా వేశంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటే శ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, పువ్వాడి వెంక టేశ్వర్లు(బిల్డర్),పువ్వాడి రామా రావు, సయ్యద్ అమీర్ బాబు, మన్నం రమ ణయ్య, గొడుగులూరి కిరణ్, మన్నే మాల్యాద్రి, పునాటి ప్రభాకర్, వంకా యలపాటి అనంత రావు, షేక్ మస్తా న్, కాకర్ల వెంకట లక్ష్మయ్య, పునాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గోడౌన్, పెట్రోల్ బంకులో తనిఖీ





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లాలోని అందరూ తహాశిల్దార్లు మండ లంలోని అన్ని పౌరసరఫరాలకు సంబంధించిన ఎఫ్‌బి షాపులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బం కులు, రైస్ మిల్లులు, మినరల్ వాటర్ ప్లాంట్లను తనిఖీచేసి వాటికి సంబంధించిన సమాచార నివేదిక పంపించాలని ఆదేశాలు ఇచ్చారు. అం దులో భాగంగానే మంగళవారం పుల్లలచెరువు మండల కేంద్రంలోని శ్రీ శ్రీనివాస భారత్ గ్యాస్ ఏజెన్సీ మరియు ఓం లక్ష్మి వెంకట సాయి ఫిల్లింగ్ స్టేషన్‌ను తనిఖీ చేశానని తహసిల్దార్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ రెండిటిలో ఎలాంటి సమస్యలు లేవని ఆయన తెలిపారు. ఇప్పటి నుంచైనా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పెట్రోలు గ్యాస్ సరఫరా చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే ఎక్కువ ధరలకు ప్రజలకు సరఫరా చేసినట్లయితే వారిపై తప్పకుండా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మిగిలిన వాటిని కూడా తనిఖీ చేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపిస్తానని తహశీల్దార్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

## చిన్నకండ్లేరు టిడిపితోనే సాధ్యం




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబడిన పుల్లల చెరువు ప్రాంత ప్రకాశము భూగర్భ జలాలు అడుగంటి, బోర్లు ఎండి పోయి సాగు, త్రాగునీరు కొరకు తీవ్రమైన ఇబ్బందిగా యున్నదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమితి వారు పుల్లలచెరువు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి సర్వసభ్య సమావేశంలో మెమోరాండము సమర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేవలము వ్యవసా యమే ఆధారమైన మండల ప్రజలు సాగు నీరు లేక వ్యవసాయము సంక్షోభంలో పడిందని అంతేగాక 45 గ్రామాల ప్రజలకు త్రాగు నీరు లేక ట్యాంకర్లతో తోలి అందించ వలసి వస్తుందని వారు తెలిపారు. ఈ పరిస్థితులను అధికమించాలంటే పూల సుబ్బయ్య వెలిగొండ పాజెక్టులో అంతర్భాగమైన తీగలేరు5 కాలువ యర్రగొండపాలెం మండలం వీరాయపాలెం దగ్గర ఆగిపోయిన దానిని పొడిగించి పుల్లలచెరువు మండలంలోని చిన్న కండ్లేరులో కలిపితే పుల్లలచెరువు మండల రైతులకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందుతాయని అదేవిధముగా భూగర్భ జలాలు నీటి మట్టము పెరిగి బోర్లుకు సమృద్ధిగా నీరు వస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఎర్రగొండపాలెం నియోజకవర్గ సమితి వారు చెన్నయ్య, ఎంపిపి వెంకటయ్య, వైస్ ఎంపీపీ రాములు గురునాధం ఉన్నారు.

## పౌరసరఫరాల పంపిణీ కేంద్రాలలో తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పౌరసరఫరాల పంపిణీ కేంద్రాల ద్వారా జరుగుతున్న పంపిణీ కేంద్రాలను మంగళవారం స్థానిక తాసిల్దార్ డీ.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలో ఉన్న పెట్రోల్ బంకులు, ఆర్‌ఓ ప్లాంట్లు, రేషన్ షాపులు, గ్యాస్ పాయింట్లు వీటన్నిటిని కూడా డిప్యూటీ తాసిల్దార్ వెంకటయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, రెవిన్యూ సిబ్బంది దేవా నాయక్, సిలరాన్, స్థానిక విఆర్వోలు సిబ్బందితో కలసి పై అధికారులు నిర్దేశించిన ఇన్స్పెక్షన్ రిపోర్ట్ ప్రకారం అన్ని కేంద్రాలలో వివరాలను, లైసెన్సు పరిస్థితిని మరియు అక్కడ ఉన్న స్టాకు పరిస్థితిని అడిగి తెలుసుకుని స్వయంగా పరిశీలించి పై అధికారులకు నివేదికను అందజేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. అన్ని పంపిణీ కేంద్రాల్లో కూడా చెప్పుకోదగ్గ సమస్యలు ఏమి లేవని అయితే సంబంధిత డీలర్లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ప్రధానంగా ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడానికి, ఎటువంటి లోపాలు లేకుండా ప్రజలకు సరైన విధంగా సేవలందించేదానికి తీసుకొన చర్యలలో భాగంగా, ఈ విధంగా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో వీఆర్వో రమణారావు, పాండు, అనిషా, సిబ్బంది, డీలర్లు పాల్గొన్నారు.



## అనిత హాస్పటల్ వైద్యశిబిరం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ అనిత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అడవి పల్లిపాలెం పంచాయితీ కృపానగర్‌లో నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యులు పాల్గొని గ్రామంలోని సుమారు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత హాస్పిటల్ డాక్టర్ అనిత మాట్లాడుతూ గ్రామంలోని పలువురికి జనరల్ మెడిసిన్, ఆర్థో, గైనకాల జిస్ట్, డెంటల్, గ్యాస్ట్రో సంబంధిత వ్యాధులకు ఉచితంగా వైద్యులు చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశామ న్నారు. అనిత హాస్పిటల్ ఉచిత వైద్య సేవలను వినియోగిం చుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటు వంటి మరెన్నో ఉచిత వైద్య క్యాంపులు నిర్వహించి నిరుపేద ప్రజలకు వైద్యం అందిస్తామని డాక్టర్ అనిత తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరుణాచలం యాత్రకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మే నెల 10వతేదీ శనివారం రాత్రి 10 గంటలకు కనిగిరి ఆర్టీసీడిపో నుండి అరుణాచలం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కనిగిరి ఆర్టీసీవారు తెలిపారు. మేనెల 10వతేది శనివారం రాత్రి 10గంటలకు బయలుదేరి ఆదివారం ఉదయం కాణిపాకం, తిరుత్తని, కంచి దేవస్థానంలు దర్శించుకుని సోమవారం తెల్లవారుజామున అరుణాచలం చేరుతున్నట్లు తెలిపారు. అరుణాచలం గిరి ప్రదక్షిణ అనంతరం బయలుదేరి గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకుని 13వతేది మంగళవారం ఉదయం ఆరుగంటలకు కనిగిరి చేరుతున్నట్లు బస్సుచార్జీలు టికెట్ ధర రూ.2200లు మాత్రమేనని ముందుగా బుక్ చేయించుకునుటకు 9652260174 ఫోన్ నెంబర్ సంప్రదించగలరని భక్తులకు ఆర్టీసీ వారు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## మట్టి నమూనాలు సేకరించాలి



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మట్టి నమూనాలను తప్పనిసరిగా వ్యవసాయ స్థలంలోనే పొలం నుంచే సేకరిం చాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మట్టి నమూనాల సేకరణపై గ్రామ సహాయకులకు, రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంకు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా రైతు సేవా కేంద్రంలో మట్టి నమూన పొలములో రైతుతోపాటు నమూనా తీసే ప్రదేశాన్ని ఫోటో తీసుకోవాలన్నారు. ఐదు ఎకరాల లోపు పొలం కలిగిన ప్రతి రైతు ఈ పథకానికి అర్హులుగా ఆసక్తి కలిగిన వారు, మరిన్ని విషయాలు తెలుసుకోవచ్చు అని మండల ఎనర్జీ ఎస్ ఏపీఓను సంప్రదించాలన్నారు.

# ఉచిత కుట్టుశిక్షణను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్ న్యూస్: కందుకూరు పట్టణంలోని టి. ఆర్. ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మరియు ఈ డబ్ల్యు ఎస్ కార్పొరేషన్ వారి సహకారంతో కందుకూరు పట్టణ మరియు మండల మహిళల కొరకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని మంగళవారం ఉదయం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు కేవలం భర్త సంపాదన పైనే ఆధారపడకుండా టైలరింగ్ నేర్చుకుని తద్వారా వచ్చే సంపాదనతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మహిళల ందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.



కందుకూరు పట్టణ మరియు మండల మహిళలకు ఉచిత టైలరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభపరిణామమని ప్రతి మహిళ టైలరింగ్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన టైలరింగ్ నిపుణుల ద్వారా శిక్షణ ఇప్పించి 90రోజుల తర్వాత ఉచితంగా కుట్టుమిషన్ పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఇంటూరి నాగేశ్వరరావును టైలరింగ్ శిక్షణకు విచ్చేసిన మహిళలు ఘనంగా సత్కరించారు.నెల్లూరు బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ నాయకులు ఘట్టమనేని హరిబాబు పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర, ముచ్చు శ్రీను, మహర్షి శ్రీను, అత్తంటి శ్రీహరి నాయుడు, గడ్డం మాలకొండయ్య, పొడపాటి మహేష్, చుండూరి శ్రీను, పువ్వాడి కోటయ్య, భవనాసి వెంకటేశ్వర్లు, షేక్ నాగూర్, గుర్రం మధు, కళ్యాణ్, మహిళా నాయకులు కల్లూరి శైలజ బత్తిన ఆదెమ్మ, కంసాని మయూరి, ఎస్తేరమ్మ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, మేజర్‌న్యూస్: శ్రీచైతన్య హైస్కూలు కందుకూరు విద్యార్థులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. ఈ నెల 23వ తేదీ ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రథమ స్థానము సాధించిన రామాల వైష్ణవి(593), ద్వితీయస్థానము గుర్రం ముఖేష్ (592) లను స్థానిక తన కార్యాలయములో విద్యార్థులను ఇద్దరని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమములో అర్.ఐ అనిల్ కుమార్, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ బి.సురేష్, డీన్ బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జి శివయ్య, ఏఓ సురేష్ నాయుడు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.


## పొదిలిలో జెసి, అధికారుల విస్తృత పర్యటన



పొదిలి, మేజర్‌న్యూస్:మండలంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ, అధికారులు సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా వ్యాప్త తనిఖీల్లో భాగంగా మంగళవారం స్థానిక హరికృష్ణ, రాఘవేంద్ర థియేటర్, కరుణ ఇండియన్ గ్యాస్ గోడౌన్, రాఘవేంద్ర వాటర్ ప్లాంట్, లక్ష్మీపురంలో నిర్వహించే రీసర్వేను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాల ముందు రేట్ల పట్టి నుంచాలన్నారు. వినియోగదారులకు మంచి సేవలు అందించాలని ఆదేశించారు. లక్ష్మీపురంలో జరుగుతున్న రి సర్వే ను పరిశీలించి రీసర్వే రైతులకు అనుకూలంగా చేయాలని చెప్పారు. ముందుగా ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టణంలోని 22వ రేషన్ షాపును తనిఖీ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ సురేష్, ఎఫ్ఐ శ్రీనివాసులు, నగర పంచాయతీ కమిషనర్ కేవీఎన్ నారాయణరెడ్డి, ఎన్ఫోర్స్మెంట్ డీటీ డేవిడ్, డిప్యూటీ తాసిల్దార్ షేక్ షాజిదా, ఆర్ఐ నరసింహారావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## తూర్పు తక్కెలపాడులో ఉచిత వైద్య శిబిరం

పంగులూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా, పంగులూరు మండలంలోని తూర్పు తక్కెళ్ళపాడు గ్రామంలో ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 180 ఓపీలు వచ్చాయని, వారందరికీ బిపి, షుగర్, గుండె సమస్యలు, కంటి సమస్యల పై పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. అధిక వ్యాధి కలిగిన వారిని ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో వైద్యం అందిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయులు, డాక్టర్ రాణి, పిఆర్వో కాలేశా, వైరల్ హెల్త్ కేర్ ఎన్జీవో ఫౌండర్ సంధిపోగు వందనం, రాజేష్, శ్రీ అంకమ్మడెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్, గ్రామటిడిపి నాయకులు పచ్చ శ్రీనివాసరావు మండల ప్రజలు పాల్గొన్నారు.



# ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు వయోపరిమితి పెంచాలి

### రాష్ట్రంలో ఎస్సీ జనాభా దామాషా ప్రకారం యూనిట్ల సంఖ్య పెంచాలి

### మంత్రి స్వామికి సుజన్ మాదిగ వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే బ్యాంకు లింకేజీ రుణాలకు వయోపరిమితిని 60 ఏళ్లకు పెంచాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్మ సుజన్ మాదిగ మంగళవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన పేషీలో కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే రుణాలకు 60 ఏళ్లకు వయోపరిమితి ఇవ్వటం జరిగిందని, బీసీ కులాల కన్నా కూడా సామాజికంగా, ఆర్థికంగా దిగువ భాగంలో ఉన్న ఎస్సీ కులాలకు 50 ఏళ్ల లోపు వయోపరిమితి ఇవ్వటం సరి కాదన్నారు. దీనిని పునరాలోచించి 60 ఏళ్ల వరకు వయోపరిమితి పెంచాలని మంత్రిని కోరారు.



అదేవిధంగా బాలికల గురుకు లాల్లో తన ఇష్టను సారంగా అవినీతికి పాల్పడిన గురుకులాల జిల్లా కోఆర్డినేటర్ దుడ్డు జయపై చర్యలు చేపట్టాలని సుజన్ కోరారు. పై సమస్యలపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో చర్చించి, ఆ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పిఎస్ ప్రతినిధులు గద్దే. త్యాగరాజు, విజయ్, శేఖర్, బంగారం, వంశీ పాల్గొన్నారు.

## టైలర్స్ కాలనీ, రాజుపాలెం బీసీ కాలనీలను సందర్శించిన కమిషనర్



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కేఎల్ఎన్ నారాయణరెడ్డి మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని టైలర్స్‌కాలనీ, రాజుపాలెం బీసీకాలనీలను సందర్శించి అక్కడి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాలలో నీటి సమస్య ఎక్కువగా ఉందని, అలాగే డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అక్కడి ప్రజలు కమిషనర్‌కు విన్నవించారు. అందుకు స్పందించిన కమిషనర్ నారాయణరెడ్డి మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సహకారంతో అతి త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రాంతంలోని సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు వచ్చిన నగర కమిషనర్‌ను ఆయా ప్రాంతాల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహ్మద్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

### ఆంధ్రకేసరి యూనివర్శిటి కళాశాల ప్రిన్సిపల్ రాజమోహన్




ఒంగోలు, మేజర్‌న్యూస్: డ్రగ్స్ రహిత సమాజ స్థాపనలో భాగంగా విశ్వ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు భాగస్వాములు కావాలని, అందుకోసం ప్రతి ఒక్కవిద్యార్థి శక్తి సామర్థ్యాలను వినియోగించి కృషి చేయాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్‌రావు అన్నారు. ఏ.కే.యూ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరుల సూచనల మేరకు మంగళవారం ఉదయం స్థానిక ఆంధ్రకేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన డ్రగ్స్ నియంత్రణ అవగాహనా ర్యాలీలో ఆయన ప్రధాన ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్‌రావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, ఏ.కే.యూ బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.


## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన మాజీ జెడ్పిటిసి



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కేఎల్ఎన్ నారాయణరెడ్డిని మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన కమిషనర్‌కు స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర పంచాయతీ అభివృద్ధికి గట్టి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా కమిషనర్ ను కోరారు.

## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన జనసేన పార్టీ నాయకులు

పొదిలి, మేజర్ న్యూస్:నగర పంచాయతీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన నారాయణరెడ్డిని మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు హల్ చల్ జహీర్, నాగార్జున యాదవ్, మదార్‌వలి, బెనర్జీ, రియాజ్, టిడిపి నాయకులు సుబ్బయ్య తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు కమిషనర్‌కు పూలమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్‌ను కోరారు.



## వక్ఫ్ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆక్రమణలకు గురైన వక్ఫ్ భూములను విడిపించి తిరిగి ఆయా సంస్థలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లారెవెన్యూ అధికారి బి.చినఓబులేసు చెప్పారు. సోమవారం జిల్లా వక్ఫ్‌పరిరక్షణ కమిటీ సమావేశం ప్రకాశం భవనంలో ఆయన అధ్యక్షతన జరిగింది. జిల్లాలో 1542 ఎకరాల వక్ఫ్ భూమి ఆక్రమణకు గురైనట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి చెప్పినట్లు ఆయన తెలిపారు. ఈ ఆక్రమణల నుంచి వాటిని విడిపించడంతో పాటు వక్ఫ్‌భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చేసమావేశం నాటికి ఈ దిశగా చేపట్టిన చర్యల నివేదికలను సిద్ధం చేయాలని చెప్పారు. జిల్లా వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ ఆడిటర్ షేక్‌అహమద్‌బాష,ఒంగోలు ఆర్డీవోలక్ష్మీ ప్రసన్న, డిపివో జి.వెంకటనాయుడు, జిల్లా రిజిస్ట్రారర్ బాలంజ నేయులు, ఆర్‌అండ్‌బి గోపి నాయక్, సర్వే, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## వేసవిలో తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలి

### – మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: వేసవిలో తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో నీటి సరఫరా వివరాలు, సమస్యలు అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు.టంగుటూరు, పొన్నలూరు, జరుగుమల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో పైప్ లైన్ ద్వారా నీటి సరఫరాకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడిని సమర్థవంతంగా ఎదుర్కోవాలి. ఏఒక్క గ్రామంలో త్రాగునీటి సమస్య ఉండకూడదు. నీటి సరఫరాకు ఎక్కడైనా సమస్యలు తలెత్తితే అధికారులు అందుబాటులో ఉండి వెంటనే పరిష్కరించాలి. పొలాల్లో పశువులకు నీరందించే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

- కేంద్ర, రాష్ట్ర పథకాలను అర్హులందరికి అందేలా చూడాలి
- ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి
- అధికారుల సమీక్షలో 20 సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించిన వికసిత భారత్–2047, స్వర్ణాంధ్ర– 2047 లక్ష్య సాధనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రాయోజిత పథకాల లబ్ధిని అర్హులైన లబ్దిదారులకు అందేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర 20 సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్ కోరారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర 20 సూత్రాల అమలు ఛైర్మన్ లంకా దినకర్, అధికారులతో సమావేశమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల అమలు తీరు, మౌలిక సదుపాయాలు కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో త్రాగు, సాగునీటి సమస్యతో పాటు ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉందని, ఫ్లోరైడ్ పీడిత జిల్లాల్లో ప్రకాశం జిల్లా ఒకటని అన్నారు. జిల్లావ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఫ్లోరిడ్ సమస్యకు చరమగీతం పాడితేనే వికసిత భారత్ స్వర్ణఆంధ్రలో ప్రకాశం జిల్లా భాగస్వామ్యం కాగలదని ఆయన తెలిపారు. జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య నివారణకు రక్షిత మంచి నీటి ప్లాంట్స్ ఏర్పాటుకు, డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు సామాజిక భాద్యతతో కేంద్ర, ప్రభుత్వ మరియు ప్రైవేట్‌వ్యాపార, సేవాసంస్థలు ముందుకు వస్తున్నారని, అధికారులు 2047 విజన్ ప్లాన్‌ను దృష్టిలో ఉంచుకుని సంబంధిత సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి స్థాయిలో నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ డబ్ల్యూఎస్. ఎస్ఈ బాల శంకరరావు, డ్వామా పిడి జోసెఫ్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, డిసిహెచ్ఎస్ డా. శ్రీనివాస నాయక్, డిఎస్ఓ పద్మావతి, గ్రౌండ్ వాటర్ డిడి విద్యాసాగర్, పవర్ గ్రిడ్ ప్రతినిధి ఎం.ఎన్ రావు, జయప్రద ఫౌండేషన్, వీనస్ ఫౌండేషన్ ప్రతినిధులు రఘురామ్, ఇండోసెల్, లారస్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే టిడిపి ధ్యేయం

### మత్స్యకార భరోసా చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్



కొత్తపట్నం, మేజర్‌న్యూస్:మత్స్యకారుల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వం చేయమని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. మంగళవారం సాయంత్రం పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చేపల వేట నిషేధ కాలంలో నిషేధబృతి కార్యక్రమానికి దామచర్ల జనార్ధన్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మత్స్యకారులు తమ యొక్క సమస్యలను జాగ్రత్తగా ఆయన దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ ప్రభు ప్రకాష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో గతంలో బియ్యం ఇచ్చే వాళ్ళని తర్వాత 4000, 10000, 20 వేలు కు అంచెలంచెలు గా పెంచిన ఘనత టిడిపి దే నని అన్నారు. మత్స్యకారులందరూ టిడిపి పార్టీకి అనుకూలంగా ఉంటారని అందుకని మత్స్యకార గ్రామాలంటేనా కిష్టమని ఆయన తెలియజేశారు. మత్స్యకార గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. వలలు బోట్లు ఇంజన్ డీజిల్ తదితర వంటివి సబ్సిడీపై ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 20059 కోట్ల ఖర్చుతో 179 వేల కుటుంబాలకు అందించిన ఘనత టిడిపి అన్నారు. కొత్తపట్నం లో1469 కుటుంబాలకు మత్స్కర భరోసా ఇచ్చామని అందులో 49 మందికి మాత్రమే అనేక లోపల వల్ల అందలేదని తెలియజేశారు. పల్లెపాలెంలో రెండు కోట్లతో సీసీ రోడ్లు ఆర్వో ప్లాంట్ డ్రైనేజీ సమస్య పరిష్కారం చేస్తావని అలాగే ఓవర్ హెడ్ ట్యాంక్, ఒంగోలు నుండి కొత్తపట్నం బీచ్ వరకు డబల్ రోడ్డు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. పల్లెపాలెంలో హై స్కూల్ నిర్మాణానికి కృషి జరుగుతుందని తెలిపారు. ఇంటి పట్టాల విషయంపై తప్పకుండా పట్టాలు ఇప్పించేందుకు ప్రయత్నం చేస్తానని భరోసా ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉన్న యువతకు ఉద్యోగులు వస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జె డి సి హెచ్ శ్రీనివాసరావు, ఎఫ్డిఓ సుభాని, పార్టీ మండల అధ్యక్షులు ద్వారపాకుల శ్రీను, ప్రభు ప్రకాష్, నాయుడు శ్రీనివాసరావు, పిన్ని దేవప్రసాద్, ఉప సర్పంచ్ నాయుడు వెంకటేశ్వర్లు, మూడు గ్రామాల కాపులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటిని కలసిన ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘ సభ్యులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ను ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు కలిశారు. తాడేపల్లిలోని మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు మాట్లాడారు. ఉపాధ్యాయలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పంచిన మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ మే 8న జరిగే కేబినెట్ సమావేశంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు, కొండా వెంకట శివప్రసాద్, సర్వేశ్వరరావు, ప్రభాకర్, రమణారెడ్డి పాల్గొన్నారు.

## ఆగిన గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి: ఎంపీడీవో



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మండలంలోని అసంపూర్తిగా ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని ఎంపీడీవో శ్రీకృష్ణ తెలియజేశారు. మండలంలోని అల్లూరు గ్రామంలో జగనన్న కాలనీ, తదితర సొంతగా కట్టుకునే గృహాలను సందర్శించి అక్కడున్న ప్రజలకు ప్రత్యేక స్కీం ఉద్దేశాన్ని వివరించడం జరిగింది .రాష్ట్ర ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న గృహాలకు ప్రభుత్వం ఇచ్చే చెల్లించే డబ్బులతో పాటు అదనముగా ఎస్టీలకు 75000, ఎస్సీలకు 50,000 కేటాయిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ బిల్లులు కూడా వెంటనే బ్యాంకులో నాలుగు దఫాలుగా జమ అవుతాయని తెలిపారు. గృహస్తులు వెంటనే పనులు ప్రారంభించి ఇళ్లను పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. కొత్తగా గృహాలు నిర్మించుకునే వారికి జూన్ నెలలో అవకాశం ఉంటుందని తెలిపారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో అర్హులుగా గుర్తింపు పొందిన ఇల్లు నిర్మించుకోకుండా ఆగిపోయిన గృహాలను వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఎన్ఆర్ఈజీఎస్ పథకానికి సంబంధించి 8 కోట్ల 27 లక్షల రూపాయలు 172 పనులుకు మండల తీర్మానం అవసరమని ఏపీఓ నాగరాజు, ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

# రీసర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ ఆదేశం






ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాల్లో రీసర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి పేర్కొన్నారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, వాటర్ ట్యాక్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో రీసర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రీసర్వే సమస్యలు, సిటిజన్స్ సర్వీసెస్, పిజిఆర్ఎస్ పరిష్కారంపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమైనదని, ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. గ్రామా స్థాయిలో వాటర్ ట్యాక్స్ వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలోపు వెళ్లకుండా గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫెరెన్స్‌కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌసే భాషా, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలతోనే టిడిపి బలోపేతం: పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: గ్రామ కమిటీలతోనే తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సంస్థాగత ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మంగళవారం తూర్పు కోడి గుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండ బాబు అధ్యక్షతన గ్రామ కమిటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టిడిపి బలోపేతానికి కృషి చేసే ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తిస్తుందన్నారు. ప్రజలకు సేవ చేసే భాగ్యం గ్రామ కమిటీల ద్వారానే లభిస్తుందన్నారు. టిడిపి తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా దారపనేని మాధవరావు, ప్రధాన కార్యదర్శి చెనికల ప్రభాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోతవరం స్మశానానికి దారి వసతి ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని,రెవెన్యూ సమస్యలు కొన్ని ఏళ్ల నుంచి పేరుకు పోయి ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరి ంచేందుకు కృషి చేయాలని టిడిపి కార్యకర్తలు సంస్థాగత ఎన్నికల కార్య క్రమంలో నేతలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు కోడి గుడ్లపాడు సర్పంచ్ దారపనేని కొండ బాబు, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, బొల్లా నరసింహారావు, దారపనేని కొండ బాబు, చుంచు కొండయ్య, యిర్రి కోటిరెడ్డి, గోళ్ళ వీరబాబు, మన్నం రమణయ్య, దారపనేని రాజా, గడ్డం రాజేంద్ర, దేవరకొండ చెన్నకే శవులు, దండె వెంకటేశ్వర్లు, దార పనేని కామేశ్వరరావు, తిరివిధి వెంకటస్వామి, తిరివీది కృష్ణమూర్తి, మానం వెంగళరావు, అద్దంకి పణికు మార్, తాతపూడి జాన్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శంకర జయంతి మహోత్సవాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: శ్రీ శంకర విద్యాలయంలో ది. 30-04-25 నుండి ది. 02-05-2025 వరకు శంకరాచార్యుల జయంతి మహోత్సవములు జరుగునని, బుధవారం గణపతి హవనం, గురువారం లక్ష్మీ హవనం, శుక్రవారం రుద్ర హవనం నిర్వహిస్తారని మంగళవారం శ్రీ శంకర విద్యాలయ కార్యాలయంలో సంయుక్త కార్యదర్శి భుజగేంద్ర మౌళి, భార్గవ సాయి లక్ష్మి గణేష్ శర్మ, తంగిరాల వెంకట కాశి విశ్వసాయి శ్రీకాంత్ శర్మ తెలియజేశారు. కావున భక్తులందరూ పై కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరారు.

## బాధితులకు వైసిపి ఆదరణ



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ18 వ వార్డు నందు నివాసం ఉంటున్న కారుమూరి శ్రీనివాసరావు ఇల్లు అగ్ని ప్రమాదమునకు గురైనదని తెలుసుకొని, రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గణేష్ ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి మహిళా విభాగమునకు సంబంధించిన మహిళా నాయకులు చందోలు నాగలక్ష్మి కుమారి,రేపల్లె నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు వీసా నాగలక్ష్మి, సజ్జా పద్మావతి, 4వ వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మి, 23 వ వార్డు శారద, సుజాత టీచర్ వీరందరి సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం, బియ్యం ,నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు, కూరగాయలు అందచేశారు.

## విద్యుత్తు సమస్యలు పరిష్కరించండి



కర్లపాలెం, మేజర్ న్యూస్: గ్రామాలలో విద్యుత్ సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించాలని ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం ఎం వి రాజు పాలెంలో వోల్టేజ్ సమస్యతో కాలిపోయిన ఎస్టిఎల్ బాక్స్ లను ఎంపీడీఓ అద్దరి శ్రీనివాసరావు పరిశీలించారు. కాలిపోయిన బాక్స్ స్థానంలో మరో బాక్స్ ఏర్పాటు చేసి విద్యుత్ ను వెంటనే పునరుద్ధరణ చేయాలని విద్యుత్ శాఖ,పంచాయతీ అధికారులకు ఫోన్ చేసి ఆదేశించారు.అదే విధంగా వోల్టేజ్ సమస్య లేకుండా ఉండాలంటే గ్రామంలో 3 బాక్స్ లు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.సాయంత్రం లోపు మిగిలిన రెండు బాక్స్ లను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## టిడిపి అభివృద్ధిలో గ్రామకమిటీల ముఖ్యపాత్ర



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అభివృద్ధిలో గ్రామకమిటీల ప్రతినిధులు ముఖ్యపాత్ర అని అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అన్నారు. తెలుగుదేశం అధిష్ఠానం పిలుపు కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని కంభంపాడు, వి.బైలు, చెన్నపునాయునిపల్లె పంచాయితీలలో పలువురు మండల టిడిపి సీనియర్ నాయకులు గ్రామ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా కంభంపాడు గ్రామకమిటీ అధ్యక్షుడుగా నక్కల ఎరుకలయ్య, ప్రధానకార్యదర్శిగా శానం బాజీ, వి.బైలు గ్రామ కమిటీ అధ్యక్షుడుగా జమకాల వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శిగా దొర తిరపతయ్య, చెన్నపునాయునిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడుగా దేశముక్కుల వెంకటనారాయణ, ప్రధానకార్యదర్శిగా తోడేటి రఘురాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా బూత్ కమిటీ కన్వీనర్లు, ఇతర ప్రతినిధులను నియమించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ గ్రామకమిటీ కార్యవర్గాల ప్రతినిధులు గ్రామాల్లో టిడిపి నాయకులను అభిమానులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని సమిష్టిగా తెలుగుదేశం పార్టీ,ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా టిడిపి బలోపేతానికి కృషిచేయాలని తెలిపి నూతన గ్రామకమిటీలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, జిల్లా షీప్ సొసైటీ అధ్యక్షుడు తోడేటిగోపి, యన్.సి.మాల కొండయ్య, మాజీ ఎంపిపి తోడేటి పెద అల్లూరయ్య, ఏ.రామకృష్ణంరాజు, బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి, సారె వెంకట సుబ్బయ్య, నన్నసాని వరలక్ష్మయ్య, జమకాల బ్రదర్స్, బండారు వెంకటరమణ, కె.వెంకటకొండయ్య, కోటగిరి ప్రసాద్, పలువురు మండల, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 'బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది'



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల రాష్ట్రంలో బీసీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్ అన్నారు. మంగళవారం చీరాల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు, యాదవుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య నియోజకవర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు పనిచేస్తున్నారని, చీరాల నియోజకవర్గం నందు బీసీ కులాలు యాదవుల అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో సువర్ణాధ్యాయానికి అమరావతి వేదిక కానుందని చెప్పారు. మే 2 వ తేదీన గౌరవ ప్రధాన మంత్రివర్యులు నరేంద్ర మోదీ గారి చేతుల మీదుగా ఆంధ్రుల కలల రాజధాని అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభం కానున్నాయని. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి నినాదంతో ప్రతి కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు విచ్చేసి అమరావతి రాజధాని పునర్నిర్మాణ మహోత్సవం జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటరావు, అక్కయ్యపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు రాముడు, చీరాల నగర్ సోమయ్య, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ నిరవధిక సమ్మె




బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య ఆరోగ్య శాఖ లోని ఎన్ హెచ్ ఎం కింద సిహెచ్ఓ లుగా పని చేస్తున్నా, గత 2 సంవత్సరాలుగా జీతాభాత్యాల విషయంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నామని దీనికి సమబంధించి మా న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా మంగళవారం డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. 6 సంవత్సరాలు దాటిన సి హెచ్ ఓ లను క్రమంబద్దికరించాలి, ఎన్ హ ఎం లోని ఇతర ఉద్యోగులతో సమానంగా 23% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ప్రతి నెల శాలరీ తో పాటు ఇన్సెంటివ్ ఇవ్వాలి, ప్రతి సంవత్సరం 5% ఇంక్రిమెంట్ ఇవ్వాలి, ఆర్థికమైన, ఆర్థికేతర సమస్యలను తీర్చే విధంగా హామీ ఇవ్వాలి. ఈ డిమాండ్ లను తీర్చే వరకు మేము శాంతియుతమైన నిరసనలు కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు వీర ప్రతాప్, త్రినయని, ఎస్ఎన్ రాజు, రాజా కృపా నిధి రత్నకుమారి, జిల్లా నలుమూలల నుండి సి హెచ్ ఓ లు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన తరగతులు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో శాఖాగ్రంధాలయం అధ్వర్యంలో వేసవిశిక్షణా తరగతులను సోమవారం ప్రారంభించగా పలువురు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేసవి విజ్ఞాన శిబిరం సందర్శించిన పలువురు మాట్లాడుతూ పిల్లలకు వేసవిశిక్షణా తరగతులు నిర్వహించి వారికి గ్రంథపఠనం, స్పోకెన్ ఇంగ్లీషు, వ్యాసరచన, గణితబోధన, విజ్ఞానశాస్త్రం గురించి అవగాహన కల్పించడం అభినందనీయమని అదేవిధంగా వేసవిశిక్షణా తరగతులు నిర్వహిస్తున్న గ్రంధాలయం సంస్థ వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల భాస్కరరావు, ఉపాధ్యాయులు ఎన్.వెంకటరామయ్య, ప్రమీల, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరుకున్న ఏపిపిటిడి నిరాహారదీక్ష




బాపట్ల, మేజర్‌న్యూస్: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ బాపట్ల డిపో ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండవ రోజు నిరాహార దీక్ష శిబిరం కొనసాగింది. ఎస్ జీవి. ప్రసాద్, ఎం. నాగరాజు, ఎస్ కె ఎస్ వి. బేగ్, ఎస్ కే ఏ.బేగ్,పి. పించలయ్య దీక్షలో పాల్గొని వారి డిమాండ్స్ తెలియజేశారు. 1-1-2019 ఉద్యోగ భద్రత సర్క్యులర్ ను వెంటనే అమలు చేయాలి, గత నాలుగు సంవత్సరములుగా ఆగిపోయిన ప్రమోషన్స్ ను వెంటనే ఇవ్వాలి, మహిళా ఉద్యోగులకు చిన్న పిల్లల సంరక్షణ సెలవులు ఇవ్వాలి, గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఈ హెచ్ ఎస్. స్థానంలో పాత వైద్య విధానాన్ని అమలు చేయాలి, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి, 114ను జీవో ప్రకారం నైట్ అవుట్ ఎలివేషన్స్ రూ. 400 చెల్లించాలి, పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి, ఆఫీసు సిబ్బంది దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలి అని తెలియజేశారు. దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. శ్రీనివాసరాజు, జిల్లా అధ్యక్షులు ఎ. రామ్మోహన్రావు, జిల్లా కార్యదర్శి తులసి శ్రీనివాసరావు, బాపట్ల డిపో అధ్యక్ష కార్యదర్శులు : జగన్మోహన్రావు శ్రీనివాసరావు, కోశాధికారి ప్రవీణ్ బాపట్ల ఎన్ ఎం యు ఏ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ కోరారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్లో చైర్మన్ విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఏడాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్ మ్యారేజ్ స్కీం' అనే పథకం కింద కులాంతర వివాహాలకు 2.5 లక్షలు ఆర్థిక సహాయం రెండు దఫాలుగా ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. దంపతులలో ఒకరు ఎస్సీ మరొకరు ఇతర కులానికి చెందినవారు అయి ఉండాలని, వార్షిక ఆదాయం 5 లక్షలకు మించి ఉండరాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 01.12.2023 నుండి 31.10.2024ది మధ్యకాలంలో 60 ఏళ్ళ నిండిన భర్తకి పెన్షన్ వస్తూ చనిపోయి ఉన్నట్లయితే వాళ్ల భార్యకి స్పౌస్ పెన్షన్‌కి అప్లై చేయడానికి అవకాశం ఇచ్చినదని చెప్పారు. అర్హులైన వారు వెంటనే రెండు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ కోరారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు ఆటపాటలతో విద్య




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్టు సంతనూతలపాడు గ్రంథాలయం శాఖ అధికారి కే.సత్యనారాయణ పేర్కొన్నారు. సంతనూతలపాడు లోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు రెండో రోజు జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూన్ 6వ తేదీ వరకు విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరం ద్వారా విద్యార్థులను అన్ని రంగాల్లో చైతన్య పరచనున్నట్టు గ్రంధ పాలకులు సత్యనారాయణ పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వేసవి ఉచిత విజ్ఞాన శిబిరానికి పంపించి వారిని మరింతగా చైతన్య పరచాలని గ్రంధ పాలకులు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆట పాటలతో విద్య



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి గ్రంధాల శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత విజ్ఞాన తరగతులలో రెండవ రోజు విద్యార్థులకు ఆటపాటలతో విద్యను బోధించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ బాషా హాజరై ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరం ఎంతో ఉపయోగంగా ఉంటుందని అనేక అంశాలను 40 రోజులపాటు నేర్చుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు 'ఒక్కసారి ఇటు రావా ఆకాశాన చందమామ' అంటూ పాటను నేర్పించారు. అనంతరం విద్యార్థులు ఆ పాటను పాడుతూ అభినయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్, సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం ఎస్సీ కాలనీలోని అంగన్వాడి సెంటర్లో సెక్టార్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ దేవ కృపావరం పాల్గొని మాట్లాడుతూ వేసవికాలంలో అంగన్వాడి సెంటర్లో తీసుకోవలసిన జాగ్రత్తలను అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు. మండలంలో ప్రతి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం లోపం లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన సిడిపిఓ సరోజినిని శాలువాతో ఘనంగా సత్కరించారు. వెలిగండ్ల ఐసిడిఎస్ సిడిపిఓగా ఎనలేని కృషి చేశారని మీ కృషిని మేము ఎన్నడు మరువలేవని అంగన్వాడి కార్యకర్తలు తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# కిశోరి వికాసం విజయవంతం చేయండి



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కిశోరి బాలికల వికాసం కొరకు ఏర్పాటుచేసిన కిశోరి వికాసం కార్యక్రమాన్ని విజయవంతం చేసి, కిశోర బాలికలలో సంపూర్ణ వికాసాన్ని తీసుకురావాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కాముని అమూల్య మంగళవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి, ఎంపీపీ కామూరి అమూల్యాలు మాట్లాడుతూ మే నెల రెండో తేదీ నుంచి జూన్ 10వ తేదీ వరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కిశోరీ వికాసం కార్యక్రమాన్ని మహిళా పోలీసులు ఏఎన్ఎంలు అంగన్వాడీలు ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులు ఏర్పాటుచేసిన గ్రూపులు అందరూ కలిసి వారి పరిధిలోని కిశోర బాలికలకు వయసు రిత్యా ఏర్పడే మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాలు, ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శక్తి యాప్ లాంటి విషయాలను అన్నింటిని వాళ్లకు అవగాహన కలిగే విధంగా తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన బుక్లెట్లను సంబంధిత సిబ్బందికి అందజేసి వాటిలో విషయాలను, అలాగే అధికారులు తెలియజేసిన, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కిషోరి వికాసం కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా అన్ని శాఖల సిబ్బంది సమన్వయం తో గ్రూపులుగా ఏర్పడి, శారీరక రుగ్మతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత, ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండటం ఇలా ప్రతి అంశాన్ని కిశోర బాలికలకు ప్రారంభ దశలోనే అవగాహన పరిచినట్లయితే ప్రభుత్వం బంగారు బాల్యం ద్వారా ఏర్పాటు చేసుకున్న లక్ష్యాన్ని నెరవేర్చిన గలిగిన వారం అవుతామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఐకెపి ఎపిఎం, అంగన్వాడీలు, మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత విద్య కోసం దరఖాస్తు చేసుకోవాలి



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: విద్యాహక్కు చట్టం అనుసరించి ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న బలహీన వర్గాల పిల్లలకు అన్ని ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలో 1వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి డి.వెంకారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పేదరికం చదువుకు ఆటకం కాకూడదన్నా ప్రభుత్వ లక్ష్యాన్ని అనుసరించి ఇందుకోసం కనీసం 25 శాతం సీట్లు బలహీనవర్గాల పిల్లల కోసం కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు చెప్పారు. 2025-26 విద్యాసంవత్సరంలో సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న పాఠశా లలో 1వ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలి పారు. అంధులు, హెచ్ఐవి బాధితులు, ఆర్థికంగా వెనుకబడిన బీసీ, ఎస్టీ, ఎస్సీ, ఓసీ, మైనార్టీ వర్గాలు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వారైతే రూ.1,20,000 లు వార్షిక ఆదాయం మించకూడ దని, పట్టణ ప్రాంతంలో రూ.1,44,000లు కలిగి ఉండాలని తెలిపారు. సీబీఎస్ఈ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలంటే 2 ఏప్రిల్ 2019 నుండి 31 మార్చి 2020 మధ్య జన్మించి ఉండాలని, ఐదు సంవత్సరాలు నిండి ఉండా లని సూచించారు. స్టేట్ సిలబస్ అనుస రిస్తున్న పాఠశాలలో దరఖాస్తు కోసం 2 ఏప్రిల్ 2019 నుంచి 31 మే 2020 మధ్య జన్మించి ఐదు సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. తల్లి దండ్రులు తగిన ఆధారాలను సీఎస్ఈ ఏపీజీ వోవిఇన్ వెబ్ సైట్ ద్వారా సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాలు, మీ సేవ ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. మే 2 నుంచి మే 19 మధ్య ఆన్లైన్ ద్వారా దర ఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పొగకు రైతులను మోసగించిన కంపెనీలు



దర్శి, మేజర్‌న్యూస్: జిల్లాలో బార్లీ,పొగకు సాగు చేసిన రైతులని ప్రైవేట్ కంపెనీ లు మోసం చేశాయని రైతు సంఘము జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముండ్లమూరు మండల కమిటీ సమావేశం ఎస్‌కే మేరావలి అధ్యక్షతన వేంపాడు గ్రామంలో జరిగినది. ఈ సమావేశంలో మండల రైతాంగం పరిస్థితి పంటల పరిస్థితిని చర్చించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పంట ఏడుకొండలు మాట్లాడుతూ మండలంలో ప్రధానమైన పంటలుగా వరి, మిర్చి, పొగాకు, మొక్కజొన్న, బొప్పాయి ప్రధాన పంటలుగా ఉన్నాయన్నారు. రైతులు కష్టపడి పంటలు పండించి ఇంటికి వచ్చేసరికి మార్కెట్లో గిట్టుబాటు ధరలు లేక నష్టాల్లోకి నెట్టబడుతున్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట రావు గపాల్గొని మాట్లాడుతూ జిల్లా మొత్తంగా అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఈ పరిస్థితులకు కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని అన్నారు. వెంటనే ప్రభుత్వాలు జోక్యం చేసుకొని స్వామినాథన్ సిఫారసుల ప్రకారం పంటలకు గిట్టుబాటు ధరలు ప్రకటించి రైతుల దగ్గర నుంచి కొనాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గంగినేని సత్యనారాయణ, గాలి వెంకటేశ్వర్లు, వెంకట రామిరెడ్డి, అన్నపరెడ్డి ఆదినారాయణ రెడ్డి, బి.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి ఆటోలు నడపడం ప్రమాదం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని కనిగిరి-పొదిలి రోడ్డులో ఆటో డ్రైవర్లు మరియు ప్రయాణికులకు కౌన్సెలింగ్ నిర్వించి కనిగిరి సీఐ సాయి ఈశ్వర్ యశ్వంత్, హనుమంతునిపాడు ఎస్సై కె.మాధవ రావు ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లు నియమాలు పాటించక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు.



## నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పాత నేరస్తులు తిరిగి మరలా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ హెచ్చరించారు. పట్టణంలోని రౌడీ షీటర్లు, పాత నేరస్తుల గృహాలను డిఎస్పీ మంగళవారం సందర్శించారు. ఈ సంధర్భంగా వారి ప్రస్తుత కార్యకలాపాలు, జీవనోపాధి, పెండింగ్ కేసులు గురుంచి అడిగి తెలుసుకున్నారు. ఇకపై ఎటువంటి నేరాలకు పాల్పడకుండా స్వత్రవర్తనతో మెలిగి సమాజంలో గౌరవంగా జీవించాలని సూచించారు. డిఎస్పీ వెంట హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులు ఏపీఓ పరిశీలన



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని టంగుటూరు, వెలగపూడి గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపీఓ మాచర్ల పరిశీలించారు. గత వారం రోజులుగా కూలీలకు 234, రూపాయల కూలి వస్తుండగా మరొక గంట అదనంగా పనిచేస్తే కూలీలకు 300 రూపాయలు వస్తుందని ఏపీవో మాచర్ల కూలీలకు తెలిపారు. ఇన్సూరెన్స్ పథకాలైన పీఎం సురక్ష భీమ యోజన20, పిఎం జీవనజ్యోతి యోజన 436 గురించి అవగాహన కల్పించారు. అలాగే కూలీల హాజరు పట్టిన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ధాన్యం లారీని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

### - యువకునికి తీవ్ర గాయాలు



ముండ్లమూరు, మేజర్ న్యూస్: అద్దంకి దర్శి రోడ్డులో పసుపుగల్లు గ్రామం వద్ద ధాన్యం లారీని ద్విచక్ర వాహనం ఢీకొట్టిన సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. వివరాల్లోకి వెళితే పసుపుగల్లు గ్రామం వద్ద దర్శి వెళ్లేందుకు రోడ్డుకు వస్తున్న ధాన్యం లారీని పసుపుగల్లు ఎస్సీ కాలనీ చెందిన వరగాని శరత్ ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు డీ కొట్టాడు. ఈ సంఘటనలో శరత్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన శరత్‌ను 108 వాహనంలో దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేసి అక్కడనుండి మెరుగైన చికిత్స కోసం ఒంగోలు అక్కడినుండి గుంటూరు ఆసుపత్రి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై కె.కమలాకర్ పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన ధాన్యం లాని స్వాధీనం చేసుకున్నారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు: సిడిపిఓ



వేమూరు(కొల్లూరు) మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో అంగన్వాడీలు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారిణి గన్నవరపు విజయలక్ష్మి అన్నారు. మంగళవారం జంపని సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు జంపని గ్రామంలో సెక్టార్ సమావేశం జరిగింది. సెక్టార్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన రికార్డులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్రాలలోని పిల్లల ఎత్తులు,బరువులు ప్రతినెల రికార్డులలోను,యాప్ లలోనూ ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. గృహ సందర్శన ద్వారా పిల్లల వివరాలను నమోదు చేయాలన్నారు. పోషణ వాటికలో భాగంగా మొక్కలను బాగా పెంచాలన్నారు. ప్రతినెల అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఇడే కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లులను,గ్రామ పెద్దలను ఆహ్వానించాలన్నారు. వేసవికాలం దృష్ట్యా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల లో త్రాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాల న్నారు. సమావేశంలో ఏసిడిపిఓ బి.విజయ రాణి, సూపర్వైజర్ మాధవి,అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడే వేడుకలను జయప్రదం చేయండి: తన్నీరు సింగరకొండ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : జిల్లా వ్యాప్తంగా మే ఒకటో తేదీన మేడే వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. శృంగార పురం లోని జిల్లా కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ కార్మికులు, నాయకులు జిల్లాలోని అన్నీ గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించాలని తెలిపారు. 1886 అమెరికాలోని చికాగో నగరంలో ప్రాణాలకు తెగించి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీరియం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంభించి కార్మికులను, కష్టజీవులను, రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 8 గంటల పని దినాన్ని కాలరాయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. 12 గంటల పని దినాన్ని అమలు చేయడానికి కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడ్స్ తీసుకురావడం దారుణమని తెలిపారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి హక్కుల సాధనకు అవకాశం కల్పించే చట్టాలను కూడా రద్దు చేసి లేబర్ కోడ్‌ల రూపంలో కొత్త విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కూడా ఇక అవకాశం ఉండదని రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకొనేందుకు ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అలాగే రైతుల పండిరచే పంటలకు మద్దతు ధర కూడా లేకుండా చేస్తున్నారని విమర్శించారు. దేశంలో ఉపాధి అవకాశాలు రోజురోజుకు తగ్గిపోతున్నాయని ప్రజలకు కొంత ఉపశమనంగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా నీరు గార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఈ సమస్యలన్నింటిపై ప్రజల్లో అవగాహన పెంచి భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్మికులు కర్షకుల జెండా సిపిఐ ఎర్రజెండాను జిల్లాలోని అన్నీ ప్రాంతాల్లో రెపరెపలాడిరచాలని పిలుపునిచ్చారు.

# ప్రధాని సభను జయప్రదం చేయండి: వడ్రాణం



బాపట్ల, మేజర్‌న్యూస్: అమరావతిలో జరుగు ప్రధాని సభకు పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొనాలని కోరారు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల పార్లమెంటరీ పరిశీలకులు వడ్రాణం మార్కండేయ బాబు. బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి బాపట్ల పార్లమెంటరీ పరిశీలకులు వడ్రాణం మార్కండేయ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు పవన్ కళ్యాణ్ చేతిలో ఉందని రాష్ట్రం విధ్వంసం పాలై అధోగతి పాలై ఐదు సంవత్సరాలు పూర్తిస్థాయిలో పార్టీ నిర్మాణం చేసుకుంటూ వచ్చి కూటమిగా ఏర్పడి బిజెపిని దగ్గరికి చేర్చుకొని ప్రజల్లో ఉత్తేజాన్ని నింపి కూటమి పార్టీకి ప్రధాన సూత్రధారిగా పవన్ కళ్యాణ్ నాయకత్వం వహించి జనసేన పార్టీ పూర్తిస్థాయిలో 21 సీట్లకు 21 సీట్లు కవసం చేసుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును ప్రధానమంత్రి మోడీకి తెలియజేసే క్రమంలో రాజధాని లేని రాష్ట్రానికి అమరావతి రాజధాని అని తెలియజేస్తూ ఉద్దేశంతో గత ప్రభుత్వంలో రాజధాని కేటాయించిన నిధులన్నీ పక్కదారి పట్టించారని అమరావతిని అడివిలాగా చేశారని ఇప్పుడు అవన్నీ కూడా తొలగించుకొని పునః నిర్మాణం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 80,000 కోట్లు ఇచ్చిందన్నారు. రాజధానిలో పరిపాలన భవనాలు, హైకోర్టు, ప్రధానంగా కావాల్సి నటువంటి భవనాలు ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించడానికి పునర్ని ర్మాణ శంకుస్థాపన సభకు బాపట్ల నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. బాపట్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గ సమన్వయకర్తల ఆధ్వర్యంలో మే నెల 2వ, తేదీ అమరావతిలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేసి, సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, వీర మహిళలు పాల్గొనాలని కోరారు. పిట్టల వాని పాలెం మండల అధ్యక్షులు హుస్సేన్ బేగ్ (దాదా), బాపట్ల రూరల్ మండల అధ్యక్షులు దాసరి ఏసుబాబు, ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్సెల్ సభ్యురాలు, బాపట్ల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, దమ్మన్నవారిపాలెం సర్పంచ్ గుర్రపు శాల జగ్గయ్య, షేక్ కరిముల్లా, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# మల్లెబోయిన పెద్దన్న విగ్రహావిష్కరణలో ముక్కు నర్సారెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు మల్లెబోయిన వెంకటేశ్వర్లు అలియాస్ పెద్దన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి నర్సారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరపతి రెడ్డి పెద్దన్న విగ్రహావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెబోయిన పెద్దన్న తెలుగుదేశం పార్టీకి నమ్మినబంటులా తెలుగుదేశం పార్టీ నా జీవితం అంటూ మండలంలో తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అనారోగ్యముగా ఉన్న సమయంలో కూడా ఓటు సైకల గుర్తుకు వేసి ఆయన కోరికను తీర్చుకున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఆయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఘనంగా నిర్వహిస్తుందని వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, బంధువులు, సీతారాంపురం గ్రామ నాయకులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని పెద్దన్నకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రోటరీ ఆధ్వర్యంలో వీల్‌చైర్స్ పంపిణీ




అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ అద్దంకి ఆధ్వర్యంలో, వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం అద్దంకి పట్టణంలో మంగళవారం జరిగింది. రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ నార్త్ , షార్ ప్రాజెక్ట్స్, పిడుగురాళ్ల లైమ్ సిటీ రోటరీ క్లబ్ వారి ఆర్థిక సౌజన్యంతో, ఆరుగురు విభిన్న ప్రతిభావంతులకు అరవై వేల రూపాయలు విలువ చేసే ఆరు వీల్ చైర్స్ ని, వారి ఇళ్ల వద్దనే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ 3150 గవర్నర్ డాక్టర్ కె శరత్ చౌదరి, జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బాలకోటి రెడ్డి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ విష్ణుబాబు, రోటరీ క్లబ్ సింగరకొండ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీ కృష్ణ, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అళహరి హరిప్రసాద్, అద్దంకి లేవి ప్రసాద్, అన్నంగి సుబ్బారావు, పి.ఎల్.వి. నరసింహారావు, నర్రా శ్రీ లక్ష్మీ, జాగర్లమూడి శివకుమారి, కొల్లా భువనేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. వీల్ ఛైర్స్ ఎంతో ఉపయోగం అని అవి అందించిన జూబ్లీహి ల్స్ రోటరీ ప్రెసిడెంట్ బాలకోటిరెడ్డికి, మరియు స్థానికంగా సహకరించిన గోగుల కోటేశ్వరరావుకి రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అభినందనలు తెలిపారు.

## వితంతువులకు ఆర్థిక భరోసా హర్షణీయం: నామన



బాపట్ల టౌన్ మేజర్ న్యూస్: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పథకం ద్వారా పింఛను పొందుతున్న వ్యక్తి చనిపోతే అతని భార్యకు మంజూరు చేసే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించడం హర్షనీయమని జనసేన పార్టీ సమన్వ యకర్త నామన వెంకట శివన్నారాయణ పేర్కొన్నారు. మంగళవారం బాపట్ల జనసేన కార్యాలయంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వితంతువులకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా పింఛను తీసుకుం టూ చనిపోయిన వ్యక్తి భార్యకు గతంలో 30 వేల పెన్షన్లు మంజూరు కాగా మే ఒకటి నుండి 90 వేల మందికి కూటమి ప్రభుత్వం మంజూరు చేస్తూ నెలకు 4వేలు చొప్పున అందివ్వనుందని నామన తెలిపారు.

## 5శాతం రిబేటుతో ఆస్థిపన్ను చెల్లింపుకు ఆఖరి రోజు: పురపాలక కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: నేడే ఆఖరి రోజు 5 శాతం పన్ను రాయితీ పొందండి మీ డబ్బుని ఆధా చేసుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి. బాపట్ల పురపాలక సంఘం 2025-2026 ఆర్థిక సంవత్సర ఇంటి పన్నులు, ఖాళీ స్థలము పన్నులు ఏక మొత్తంగా చెల్లించినట్లయితే పుర పరిపాలికల శాఖ వారిచే జారీ చేయబడిన జి.ఓ. ఆర్.టి.నెం. 267, తేది. 04.04.2025 ప్రకారము 5 శాతం రిబేట్తో ఆస్థిపన్నును చెల్లించుటకు ఈరోజు ఒక్కరోజు మాత్రమే అవకాశం ఉన్నం దున ట్యాక్స్ పేయర్స్ వెంటనే పురపాలక సంఘ కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ లో, వార్డు సచివాలయంలో, ఆన్లైన్ లో మీ యొక్క పన్నులను చెల్లించి తగు రశీదు పొందవలసిందిగా పురపాలక ప్రజలను కోరారు.

## స్కిల్ హబ్ సెంటర్ నందు శిక్షణ



రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాబివృద్ధి సంస్థ వారు రేపల్లెలోని శ్రీ ఎబిఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్-రేపల్లె నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటర్ నందు ఆసక్తిగల అభ్యర్థుల నుండి వివిధ శిక్షణ కార్యక్రమముల కొరకు దరఖాస్తులు స్వీకరించుచున్నారు అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. టి. సి. రవి చంద్రకుమార్ ఒక ప్రకటనలో తెలియ చేసారు. నిరుద్యోగ అభ్యర్థుల కు ఈ స్కిల్ హబ్ సెంటర్ నందు పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ అం దించి అనంతరం విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న అభ్యర్థులకు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఎన్ ఎస్ డి సి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏ. పి.ఎస్.ఎస్.డి.సి) ల వారి నుండి సర్టిఫికెట్ జారీ చేయబడునని అర్హతలను బట్టి అభ్యర్థులకు ఆయా కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలియచేసారు. ఈ శిక్షణ కోర్సులకు కనీస వయస్సు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ ఆపైన చదివి పాసైన/ఫెయిల్ అయిన పు/స్త్రీ అభ్యర్థులు ఈ శిక్షణా కార్యక్రమమునకు అర్హులు. శిక్షణ అందించు కోర్సుల వివరములు:

1. వెబ్ డెవలపర్ 2. అకౌంట్స్ అసిస్టెంట్ కాల వ్యవధి:3నెలలు.


రిజిస్ట్రేషన్ కొరకు క్రింద ఇవ్వబడిన లింక్ నందు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకునవలెను. https://forms.gle/F6UGfdS3qmJw6rGZ6, https://rb.gy/r4anoo మరిన్ని వివరములకు ఫోన్ 9347468946 నెంబర్ ద్వారా తెలుసుకొనగలరు అని తెలిపారు.

# పేస్ విద్యార్థినికి రూ.22 లక్షల భారీ వార్షిక వేతనంతో ఉద్యోగం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ఫైనల్ ఇయర్ చదువు తున్న పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్య శ్రీ బెంగళూరుకు చెందిన ప్రముఖ ఈ కామర్స్ సంస్థ మీషో కంపెనీలో సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ఇంజనీరుగా రూ 22లక్షల భారీ వార్షిక వేతనంతో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో అద్దంకి గ్రామానికి చెందిన ఈ పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్య శ్రీ 22 లక్షల భారీ వార్షిక వేతనంతో మా కళాశాల నుండి ఎంపిక అవ్వటం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. కళాశాల డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అక్కేష్ మాట్లాడుతూ ఇంత భారీ వార్షిక వేతనంతో ఎన్ఐటి ఐఐటి విద్యార్థులకు డీటుగా మా కళాశాల విద్యార్థిని సెలెక్ట్ అవటం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్యశ్రీ తల్లిదండ్రులు మాట్లాడుతూ మా అమ్మాయి పేస్ కళాశాలలో చదవబట్టి ఉద్యోగం తెచ్చుకుందని అలాగే ఈ ఉద్యోగానికి కావలసిన నాణ్యమైన చదువును ట్రైనింగ్‌ని అందించినందుకు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్‌కి, అధ్యాపకులకి ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ డిపార్ట్మెంట్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మిషన్ డైరెక్టర్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. గిరిబాబు, అధ్యాపకులు పాల్గొని పెరుమాల జ్ఞాన ప్రసూన కావ్య శ్రీ నీ అభినందించారు. చివరిగా ఎంపికైన విద్యార్థిని మాట్లాడుతూ మా కళాశాల వారు మొదటి సంవత్సరం నుంచి ఇస్తున్న ఈ నాణ్యమైన ట్రైనింగ్ వలన నేను ఈ ఉద్యోగాన్ని సాధించడం జరిగిందని అలాగే నాకు ఈ ఉద్యోగ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్‌కి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బాగాధిపతి విభాగధిపతి డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కే.రూప అక్కేష్‌కి ట్రైనింగ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాని మోదీ సభను విజయవంతం చేద్దాం: పువ్వాడి వెంకటేశ్వర్లు



పామూరు, మేజర్‌న్యూస్: అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు మే 2వ తేదీన భారత ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం సాయంత్రం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి కుటమి నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగు అమరావతి పున నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి కూటమి నేతలు కార్యకర్తలు భారీగా తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్), పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, మన్నం రమణయ్య, దయుండే శివశంకర్, అరెకొండ హరిప్రసాద్, వేమూరి నవీన్, పాలపర్తి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడేను అంబేద్కర్ మే డేగా జరపాలి: నీలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత దేశ కార్మిక చట్టాల రూప శిల్పి అంబేద్కర్‌కు నివాళులు అర్పిస్తూ మేడను అంబేద్కర్ మేడేగా జరపాలని కార్మికులకు కమ్యూనిస్టు పార్టీలను దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం మేడేను అంబేద్కర్ మేడేగా జరపాలంటూ అంబేద్కర్ కార్మికులకు చేసిన చట్టాలతో రూపొందించిన కరపత్రాలను తన కార్యాలయంలో ఆవిష్కరించారు. బ్రిటిష్ ప్రభుత్వంలో 1942 – 1946 సంవత్సరాల మధ్య లేబర్ కమిషన్ నెంబర్‌గా పని చేసిన అంబేద్కర్ ఆ సమయంలో కార్మికుల కోసం అనేక చట్టాలను పోరాడి సాధించాడన్నారు. కార్మిక వర్గానికి బ్రాహ్మణిజం, క్యాపటలిజం ఆగర్భ శత్రువులని అంబేద్కర్ ఏనాడో చెప్పాడన్నారు. సోషలిజం కలలుగనే కమ్యూనిస్టులు అంబేద్కర్ కార్మికుల కోసం చేసిన చట్టాల గురించి ఎక్కడ మాట్లాడలేదన్నారు. అంబేద్కర్ కార్మికుల కోసం చేసిన చట్టాలను రాజ్యాంగం ద్వారా అందించిన చట్టాలను అనుభవిస్తున్న కార్మిక లోకం మేడేను అంబేద్కర్ మేడేగా జరుపుకోవాలని కమ్యూనిస్టు విప్లవ కమ్యూనిస్టులు కూడా తమ ట్రేడ్ యూనియన్ తమ పార్టీల కార్యాలయాల్లో అంబేద్కర్ ఫోటోలకు నివాళులర్పించాలని దళితనేత నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో దారా అంజయ్య, కాకుమాను రవి, జనుమాల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## చీమకుర్తి పట్టణ ప్రజలపై భారం

### భారాన్ని తగ్గించేందుకు పాలకవర్గం చర్యలేంటి

### నెలకు రూ.20 నుండి ఏకంగా 100కు పెంచారు

చీమకుర్తి, మేజర్‌న్యూస్ : పట్టణ ప్రజలపై నీటి పన్నును అత్యధికంగా పెంచి ప్రజలపై భారాన్ని మోపారు. నేడు జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రజలపై నీటి పన్ను భారాన్ని తగ్గించే చర్యలు తీసుకోనున్నారా అన్న ఆశతో పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్నారు. చీమకుర్తి పట్టణ ప్రజలకు నీటి పన్ను భారాన్ని తగ్గించాలని. నెలకు 20 రూపాయలుగా ఉన్న పన్నును 100 రూపాయలకు పెంచడం దారుణమని, పేద ప్రజలపై అత్యధిక భారాన్ని పెంచినట్టుగా భావించాల్సి ఉంటుందని పన్ను భారాన్ని పేద ప్రజలకు మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. పట్టణంలో ఒక్కసారిగా నీటి పన్నును పెంచడంపై ప్రస్తుత పాలకవర్గంగా ఉన్న వైసిపి నాయకత్వం ప్రశ్నించకపోవడం విచారకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. పేద ప్రజలందరూ ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసి మంచినీరు సౌకర్యాలు కల్పిస్తాం అన్న అధికార కోటమి ప్రభుత్వం ఒక్కసారిగా పన్ను భారం పెంచడం పేద ప్రజలపై అధిక భారాన్ని వేయడమేనని దీన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పట్టణ ప్రజల కోరుతున్నారు. నీటి పన్నుపై అధికార కూటమి ప్రభుత్వము, ప్రతిపక్ష వైసిపి పార్టీలు ఎలా స్పందిస్తాయి అన్న తీరుపై పట్టణ ప్రజలు వేసి చూస్తున్నారు. ఇలాంటి పేద ప్రజలపై భారాన్ని పెంచే విధానాన్ని మానుకోకపోతే త్వరలో రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికలలో ప్రభావితం చేసేలా ప్రజలు నిర్ణయానికి వచ్చే అవకాశం లేకపోలేదని వివిధ ప్రజాస్వామిక వాదులు విశ్లేషిస్తున్నారు. బుధవారం జరిగే చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమావేశంలో ఎలాంటి చర్చి జరుగుతుందో వేసి చూడాల్సి ఉంది.



## మున్సిపల్ కార్మికులకు రూ.21వేలు వేతనం ఇవ్వాలి

### చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకు సిఐటియు వినతి

దర్శి మేజర్ న్యూస్.నగర పంచాయితీ లోని పారిశుధ్య కార్మికులకు 21 వేతనం నెలకు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తాండవ రంగారావు అన్నారు. దరిశి మున్సిఫల్ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో కార్మికులతో కలసి దరిశి మున్సిఫల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య కి వినతి పత్రం ఇచ్చారు. రంగారావు మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీ లలో 21 వేలు ఇస్తుంటే దరిశిలో అలా కాకుండా గత 14 నెలల నుంచి 15 వేల రూపాయలే కొంత మంది కార్మికులకు ఇవ్వడం అన్యాయం అని తెలపగా సమావేశంలో ఉన్న వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్ , ఇతర కౌన్సులర్లు మాట్లాడుతూ దరిశిలో గత 25 సంవత్సరాలుగా పనులు చేస్తున్న 12 మందికి కార్మికులకు వేతనం తగ్గించడం మంచిది కాదని ప్రజలతో నిత్యం సంభందాలు కలిగి విధులు నిర్వహించడం జరిగుతుందని వారికి మనం అండగా ఉండాలని అవేధన వ్యక్తం చేశారు. చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మాట్లాడుతూ అందరిలాగా 21 వేలు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీలో ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేయడం, పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా చేయడం కార్మికుల చేయాలని తెలిపారు. అనంతరం మున్సిఫల్ కమిషనర్ వై.మహేశర్వరరావు కార్మికులు వినతి పత్రం ఇచ్చారు. సిఐటియు యూనియన్ నాయకులు గొంగటి చిట్టిబాబు, ఇత్తడి కాంతరావు, గర్నిపూడి జైపాల్, గొంగటి నవీన్, గొంగటి శ్రీకాంత్, ఇత్తడి ప్రభాకర్, మునంగి మధు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ వికాసంపై అవగాహన



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయంలో కిశోరి వికాసం కార్యక్రమం గురించి ట్రైనింగ్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మే 2వ తేదీ నుండి జూన్ 10వరకు అన్ని గ్రామ పంచాయితీలలో ఈ కార్యక్రమము తప్పనిసరిగా నిర్వహించాలని, బాల్య వివాహాలను నిరోధించుట, విద్యను కొనసాగించుట, రక్షణ, భద్రత, హైజీన్ వాతవరణంలో అభివృద్ధి మొదలగు విషయాల గురించి 15 నుండి 18 సంవత్సరాల వయసు వారికీ ఈ విషయాన్ని గురించి తెలియపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.జనార్దన్, సీడీపీఓ భారతి, యం.ఈ.ఓ, మెడికల్ ఆఫీసర్, ఐసీడిఎస్ సూపర్వైజర్, మహిళా పోలీసులు, ఎ.ఎన్.యంలు, ఆశ కార్యకర్తలు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మే డేను ఘనంగా నిర్వహించాలి



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలో మే డేను ఘనంగా నిర్వహించనున్నాట్ల ఎ.ఐ.టి.యు.సి నియోజకవర్గం కార్యదర్శి కోటం శెట్టి హనుమంతరావు తెలిపారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడ మేడే కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహస్తున్నట్లు హనుమంతరావు తెలిపారు. ఒకటో తేదీ ఎనిమిది గంటలకు కురిచేడు రోడ్‌లోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి పొదిలి రోడ్డు, అద్దంకి రోడ్డు, పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగుతుంది. ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాలు, కార్మికులు, కర్షకులు ఎర్రజెండా అభిమానులు అందరూ పాల్గొని మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోటంశెట్టి హనుమంతరావు కోరారు.

## నేడు చీమకుర్తి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 30వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ జి రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని, కావున మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ వై రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.